



@vaartanews @mvnewstv www.mivaartanews.com

# మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

హైదరాబాద్ గురువారం 20 ఆగస్టు 2026

సంపుటి : 02 సంచిక :49 పేజీలు : 12 వెల : 5/-






SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


# హస్తంలో లొల్లి



## రోజుకోరీతిన బహిర్గతమవుతున్న విభేదాలు

- ఏకంగా సీఎం రేవంత్‌ను టార్గెట్ చేసిన మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్
- దీంతో మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ
- పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వ్యతిరేకంగా పావులు కదుపుతున్న మురళీ వర్గం....
- వనపర్తిలో చిన్నారెడ్డి, మేఘారెడ్డి మధ్య తీవ్రమవుతున్న విభేదాలు
- తుంగతుర్తిలో ఎమ్మెల్యే వర్సెస్ స్థానిక నాయకత్వం
- పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని టార్గెట్ చేస్తున్న మునుగోడు, జడ్చర్ల ఎమ్మెల్యేలు
- గాంధీభవన్ మెట్లెక్కిన పాలకుర్తి, గజ్వేల్ పంచాయితీలు
- అసలు తమకు ప్రాధాన్యమే లేదంటున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు...
- ఉట్నూరులో ఇన్‌చార్జి మంత్రి ఎదుటే బాహాబాహీకి దిగిన రెండు వర్గాలు
- బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు వచ్చిన చోట్ల పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ పంచాయితీలు
- దాదాపు అన్ని జిల్లాల్లో పార్టీ నాయకుల మధ్య లొల్లి

హైదరాబాద్

అధికార కాంగ్రెస్ పార్టీలో విభేదాలు రోజుకో తీరుగా బహి ర్గతమవుతున్నాయి. మంత్రుల మధ్య సమన్వయ లేమి, తమ శాఖలో జరిగే అంశాలు తమకు తెలియకుండానే జరిగి పోతున్నాయనే అసంతృప్తి, ఒకరి శాఖపై మరో మంత్రి వ్యాఖ్యలు, ఎమ్మెల్యేలు వర్సెస్ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, పార్టీ ఇన్‌చార్జీలతో సమన్వయ లేమి, పార్టీ కేడర్‌తో ఎమ్మెల్యేల గిల్లి కజ్జాలు, పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ గొడవలు నిరంతరాయంగా వెలుగులోకి వస్తున్నాయి. వీటికి తోడు ఏకంగా పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని, అధిష్టానాన్ని వేలెత్తి చూపుతున్న ఘటనలు, నేరుగా వారికే సవాల్ విసిరే ప్రసంగాలు కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. తుంగతుర్తి, పాలకుర్తి, గజ్వేల్, మునుగోడు, - మిగతా3లో



జెన్ జీపై మోదీ సర్కార్

## ఫోకస్

- ప్రతి రోజూ ఓ యూనివర్సిటీకి ఒక కేంద్ర మంత్రి!
- నీట్ పేపర్ లీక్ నిరసనల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం
- వన్ డే వన్ యూనివర్సిటీ పేరుతో సరికొత్త మాస్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌కు ప్లాన్
- యువత సవాళ్లు, ఆకాంక్షల్ని నేరుగా తెలుసుకోనున్న మోదీ ప్రభుత్వం



## మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది

- విద్యార్థుల భవిష్యత్తును మోదీ సర్కార్ నాశనం చేసింది
- యువత కోసం కొత్త రోడ్‌మ్యాప్ కావాలి
- మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు



## సరుకు రవాణాకు భారీ ఊతం

- రూ.9,450 కోట్లతో 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్
- బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 410 కి.మీ. మేర అదనపు రైల్వే లైన్లు

# కొత్త వ్యూహంతో కమలం

- పార్టీ బలోపేతం, సంస్థాగత పునర్నిర్మాణం, నాయకత్వ సర్దుబాట్లు ఇవన్నీ ఒకే దిశలో
- నవంబర్ నుంచి పూర్తి ఫోకస్ వంటివి ముఖ్యమైన అంశాలుగా కొత్త వ్యూహంలో భాగం
- రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి పది మందితో కమిటీ ఏర్పాటు
- తెలంగాణలో బీజేపీ ఇంకా స్థిరమైన సామాజిక, ప్రాంతీయ బలాన్ని సాధించలేదన్న భావనతోనే ఈ కమిటీ పనిచేస్తుంది



హైదరాబాద్

తెలంగాణలో 2028 ఎన్నికల్లో అధికారం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో బీజేపీ అధిష్టానం కీలక వ్యూహాలకు పదును పెడుతోంది. పార్టీ బలోపేతం, సంస్థాగత పునర్నిర్మాణం, నాయకత్వ సర్దుబాట్లు ఇవన్నీ ఒకే దిశలో కదులుతున్నాయి. ఈ ప్రక్రియలో పది మందితో కమిటీ ఏర్పాటు, జాతీయ కార్యవర్గం నుంచి కొందరు నాయకులను తప్పించడం, నవంబర్ నుంచి పూర్తి ఫోకస్ వంటివి ముఖ్యమైన అంశాలుగా కొత్త వ్యూహంలో భాగంగా ఉన్నాయి. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి పది మందితో కమిటీని ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయి నుంచి నాయకత్వ వరకు ఉన్న లోపాలను గుర్తించి, నిర్దిష్ట చర్యలు చేపట్టే దిశగా ఈ కమిటీ పని చేస్తుంది. తెలంగాణలో బీజేపీ ఇంకా స్థిరమైన సామాజిక, ప్రాంతీయ బలాన్ని సాధించలేదన్న భావనతోనే ఈ కమిటీ పనిచేస్తుంది బండి సంజయ్, - మిగతా3లో



## 2027 ఎన్నికలే లక్ష్యం

- బ్రాహ్మణులను ఆకట్టుకునే పనిలో మాయావతి!
- 2027 యూపీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ వ్యూహరచన
- గతంలో అధికారం తెచ్చిపెట్టిన దళిత-బ్రాహ్మణ ఫార్ములాపై ఫోకస్
- కీలక నేత సతీశ్ చంద్ర మిశ్రాకు పెరిగిన బాధ్యతలు
- ఇటీవలి ఎన్నికల్లో ఘోర పరాభవం నుంచి కోలుకునే ప్రయత్నం

రాష్ట్రం ఆదాయం కంటే

# అప్పుల్లోనే ఎక్కువ

- సొంత పన్ను ఆదాయం స్వల్పంగా పెరిగినా రెవెన్యూ వ్యయం 25.58 శాతం ఎగబాకింది
- 4 నెలల్లో రూ.33,729.98 కోట్ల నికర అప్పులు
- వార్షిక నిర్దేశిత రుణసమీకరణలో ఇది 57.70 %
- పెన్షన్ల భారం ఏకంగా 70.61 % పెరుగుదల
- బడ్జెట్ అంచనాలకు పొంతన లేకుండా నిర్వహణ
- జూలై నెల కాగ్ రిపోర్టులో ఆందోళనకర నిజాలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఆదాయం పెరిగినప్పటికీ దానికి మించిన వేగంతో రెవెన్యూ వ్యయం, అప్పులపై ఆధారపడటం పెరిగిపోతున్నది. పన్ను ఆదాయం పెరుగుతున్నంత వేగంగా ప్రభుత్వ ఖర్చులు అదుపులోకి రాకపోవడం ఆర్థిక నిర్వహణలోని లోపాలను ఎత్తిచూపుతున్నది. కాంగ్రెస్ సర్కార్ నాలుగు నెలల్లో రూ.33,729.98 కోట్ల నికర అప్పులు చేసింది. వార్షిక నిర్దేశిత రుణసమీకరణలో ఇది 57.70 శాతం కావడం ఆందోళన కలిగిస్తున్నది. అదే సమయంలో ఆదాయం మాత్రం కేవలం రూ.59,642.62 కోట్ల (24.72 శాతం) మేరకు సమకూరింది. బుధవారం రాత్రి విడుదలైన జూలై నెల - మిగతా3లో



## పీఎం కేర్స్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలి

- పీఎం కేర్స్ నిధులపై అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు
- ఆ నిధులతో వెయ్యికి పైగా హైటెక్ మోడల్ స్కూళ్లు నిర్మించొచ్చన్న సీజేపీ వ్యవస్థాపకుడు
- కనీస సదుపాయాల కోసం దేశంలోని పిల్లలు ఎదురుచూస్తున్నారు

# జెన్ జీపై మోదీ సర్కార్ ఫోకస్



దేశంలోని యువతీయువకులను (జెన్ జీ)ని ఆకట్టుకునేందుకు, వారికి మరింత దగ్గరయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమాన్ని చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా దేశంలోని యూనివర్సిటీలకు ప్రతి రోజూ ఒక కేంద్ర మంత్రిని పంపించాలని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం యోచిస్తోంది. 'వన్ డే, వన్ యూనివర్సిటీ' పేరుతో చేపట్టనున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులతో మంత్రులు నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలు, సమస్యలు, దేశానికి సంబంధించిన వివిధ అంశాలపై వారి ఆలోచనలను తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కేవలం ప్రభుత్వ పథకాల్ని ప్రచారం చేయడం మాత్రమే కాకుండా, యువత ఏమనుకుంటున్నారు?, వారి ప్రధాన సమస్యలు ఏంటి? దేశంలో జరుగుతున్న పరిణామాలపై వారి అభిప్రాయాలు ఎలా ఉన్నాయి? వంటి అంశాల్ని తెలుసుకోవడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. విద్యార్థులకు ముఖ్యంగా యువత కోసం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవకాశాల్ని కూడా కేంద్ర మంత్రులు వివరించనున్నారు. విద్యార్థుల కోపాన్ని తగ్గించి, వారితో నేరుగా మాట్లాడేందుకే ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంపై చర్చ జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇటీవల దేశవ్యాప్తంగా నీట్ సహా ఇతర ప్రధాన ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం కలకలం రేపింది. తర్వాత దిల్లీలోని జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో విద్యార్థులు చేపట్టిన భారీ నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో కేంద్రం తాజా నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా జులై 20న ఆందోళన బాట పట్టిన విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్ తీవ్ర విమర్శలకు దారితీసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కూడా ప్రతిపక్షాలు ఈ అంశంపై నిరసనలు తెలిపాయి. ఈ వివాదాల నడుమ జులై 25న ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే యువతలో నెలకొన్న అసంతృప్తిని తొలగించి, వారిలో నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.

ఇంకా ఈ వన్ డే వన్ యూనివర్సిటీ ఇనిషియేటివ్‌ను సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇద్దరు మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ- విశ్వవిద్యాలయాలు, ఇతర కేంద్ర మంత్రుల్ని సమన్వయం చేయనున్నారు. కేటాయించిన రోజున ఒక కేంద్ర మంత్రి వర్సిటీకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడతారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (ఖ+జ) లెక్కల ప్రకారం దేశంలో 57 కేంద్ర విశ్వవిద్యాలయాలు, 522 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు సహా మొత్తం 1300 కంటే ఎక్కువ యూనివర్సిటీలు ఉన్నాయి.

**యువతరంవైపే ప్రధాని దృష్టి**

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల యువతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. నిరసనల సమయంలో విద్యార్థులు, యువతను ఉద్దేశించి సోషల్ మీడియా ద్వారా పలుమార్లు సందేశాలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ యువత కోసం పలు కొత్త కార్యక్రమాల్ని ప్రకటించారు. ఉచిత ఆన్‌లైన్ కోచింగ్, ఏఐ స్కిల్లింగ్ ప్రోగ్రామ్, క్రీడల్లో యువత ప్రతిభను గుర్తించే కార్యక్రమం వంటి అంశాల్ని ప్రస్తావించారు.

**కేంద్ర మంత్రుల సోషల్ మీడియా పనితీరుపైనా సమీక్ష**

ఇదే సమయంలో యువత, జెన్‌జీకి మరింత చేరువయ్యేందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించుకోవాలని కేంద్ర మంత్రులకు ప్రభుత్వం సూచించింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో కేంద్ర మంత్రుల సోషల్ మీడియా పనితీరు, వారి పోస్టులకు వస్తున్న రీచ్‌పై చర్చ జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ రీచ్ ర్యాంకింగ్స్‌లో మోదీ అగ్రస్థానంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మంత్రుల సోషల్ మీడియా పోస్టులు ఎంత మందికి చేరుతున్నాయి, వాటి ద్వారా ఏ మేర ప్రజల్ని చేరుకోగలుగుతున్నారనే అంశాలపై సమావేశంలో సమీక్ష జరిగినట్లు సమాచారం. యువతకు ప్రభుత్వ సందేశాలు మరింత విస్తృతంగా చేరేలా మంత్రులు తమ సోషల్ మీడియా రీచ్ పెంచుకోవాలని కూడా సూచించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది



విద్యార్థులు, యువత భవిష్యత్తును గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేలా కాంగ్రెస్ సమగ్ర 'ఎడ్యుకేషన్ టు ఎంప్లాయ్‌మెంట్ రోడ్‌మ్యాప్' రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. దిల్లీలని ఇందిరా భవన్?లో బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం ప్రారంభ ప్రసంగం సందర్భంగా ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో కొత్త పాఠశాలలు ప్రారంభం కావాల్సి ఉంది. అవి కాకపోగా, ఇటీవల సంవత్సరాల్లో సుమారు 94వేల పాఠశాలలు మూతపడ్డాయి. యువత భవిష్యత్తును మెరుగుపరిచే విధానాల స్థానంలో విద్యా రంగంలో ప్రైవేటీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రైవేటీకరణ పెరగడంతో ఉన్నత విద్య ఖరీదైనదిగా మారుతోంది. సాధారణ కుటుంబాలకు ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోతోంది. విద్యా సంస్థల్లో ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తుల ప్రాబల్యం పెరుగుతోంది. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో సంస్థల స్వరూపాన్ని మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఖర్గే అన్నారు.

**'పేపర్ లీకులు నియామకాల జాప్యం'**

చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని ఖర్గే పేర్కొన్నారు. పేపర్ లీకులు, నియామక పరీక్షల్లో అక్రమాలు, ఉద్యోగ నియామకాల్లో జాప్యం కారణంగా నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా పేద, అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులే ఈ పరిణామాలతో ఎక్కువగా నష్టపోతున్నారని వ్యాఖ్యానించారు. యువతలో దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ఆగ్రహం ఒక్కరోజులో పుట్టింది కాదని అన్నారు. వారి సమస్యలను వినడానికి ప్రభుత్వం ఎప్పుడూ తగినంత సమయం కేటాయించలేదని, సమస్యలను పరిష్కరించడానికి బదులుగా తాత్కాలిక చర్యలతో వాటిని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. దీంతో యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. యువత సమస్యలను కాంగ్రెస్ తన రాజకీయ అజెండాలో చేర్చిందని ఖర్గే తెలిపారు. రాహుల్ గాంధీ ఛత్రోన్ కీ గూంజ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లోనూ విద్య, పరీక్షలకు సంబంధించిన సమస్యలపై సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ కోరిందన్నారు.

**రామాలయ విరాళాల అంశంపైనా ప్రశ్నలు**

ఈ సందర్భంగా అయోధ్య రామాలయానికి సంబంధించిన విరాళాలపై వచ్చిన ఆరోపణలను కూడా ఖర్గే ప్రస్తావించారు. విరాళాల నిధుల దుర్వినియోగం లేదా చోరీ జరిగిందన్న ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రధాని ప్రజలకు సమాధానం చెప్పాలని, క్షమాపణ చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఆర్థిక అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**చైనా చొరబాట్లపైనా ప్రశ్నలు**

భారత్-చైనా సరిహద్దుల్లో చైనా చొరబాట్లకు సంబంధించిన వార్తలపైనా ఖర్గే స్పందించారు. జాతీయ భద్రతను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకూడదని అన్నారు. అదే సమయంలో సరిహద్దుల పరిస్థితిపై ప్రజలు ప్రశ్నలు అడగకుండా జాతీయ భద్రత పేరుతో అడ్డుకోవడం కూడా సరికాదని వ్యాఖ్యానించారు. భారత సాయుధ దళాలపై తమకు అత్యంత గౌరవం ఉందని, అయితే సరిహద్దుల్లో వాస్తవ పరిస్థితి, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రజలకు పారదర్శకంగా సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.


**రాజీవ్ గాంధీని గుర్తుచేసుకున్న ఖర్గే**

స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తవుతున్నప్పటికీ కీలక రంగాల్లో పరిస్థితులు మెరుగుపడటానికి బదులుగా దిగజారు తున్నాయని ఖర్గే వ్యాఖ్యానించారు. మతపరమైన ఉద్రిక్తతలు, రేవడి సంస్కృతి రాజకీయాల మధ్య విద్య, ఉపాధి అంశాలు తీవ్రంగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆరోపించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్న ఖర్గే, భారీ మెజారిటీతో ప్రభుత్వం నడిపినప్పటికీ రాజీవ్ గాంధీ యువతను తన విధానాల కేంద్రంగా ఉంచారని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత అందుబాటు ధరల్లో విద్యను విస్తరించేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలే పేదలు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక పురోగతికి మార్గం చూపాయని పేర్కొన్నారు.

**కీలక నేతల హాజరు**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఖర్గే అధ్యక్షత వహించారు. మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. సీనియర్ నాయకులు అంబికా సోని, ముకుల్ వాస్నిక్, పీ చిదంబరం తదితర అగ్రనేతలు కూడా పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# ఏకంగా 600 మంది ఉద్యోగుల తొలగింపు



**న్యూఢిల్లీ :** ఔెం డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ సంస్థలో తీసుకున్న చర్యలను మంత్రిత్వశాఖకు వివరించారు. పరీక్షల బృందాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించే చర్యల్లో భాగంగా సుమారు 600 మంది నిపుణులను తొలగించి, వారి స్థానంలో కొత్త నిపుణులను నియమించనున్నారు. ప్రశ్నపత్రాల్లో పొరపాట్లు, లోపాలు లేకుండా చూసేందుకు నాలుగు అంచెల తనిఖీ వ్యవస్థను తీసుకురానున్నారు. ఔెంలో వచ్చే రెండు నుంచి మూడు వారాల్లో మరో 20-25 మంది అధికారులను నియమించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. భవిష్యత్‌లో మరిన్ని నియామకాలు చేపట్టే ప్రణాళికపైనా సమీక్ష నిర్వహించినట్లు పేర్కొంది. అంతేకాకుండా ఔెం కార్యాలయాలను కొత్త భవనాలకు యుద్ధప్రాతిపదికన తరలించనున్నారు. కార్యాలయాల భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బందిని మోహరించనున్నారు. ప్రశ్నపత్రం లీకేజీ వివాదం, ఇటీవల యూజీసీ నెట్ పరీక్షల్లో తలెత్తిన సమస్యలపై కేంద్ర విద్యాశాఖ తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు, పరీక్షల నిర్వహణలో పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తడంతో ఔెంలో సంస్కరణలకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రల్హాద్ జోషి అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో పరీక్షల నిర్వహణకు అవసరమైన భద్రతా, మౌలిక సదుపాయాలను పటిష్టం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల నెట్ జూన్ 2026 పరీక్షలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ సబ్జెక్టుల్లో పరీక్షలను మళ్లీ నిర్వహించాలని ఔెం ప్రకటించింది. ఈ మూడు ప్రశ్నపత్రాల్లో వాస్తవపరమైన తప్పులు, టైపింగ్ పొరపాట్లు, అనువాద లోపాలు పెద్ద సంఖ్యలో ఉన్నట్లు నిపుణుల కమిటీ గుర్తించింది. దీంతో అవి న్యాయమైన, లోపరహిత పరీక్ష ప్రమాణాలకు అనుగుణంగా లేవని కమిటీ తేల్చింది. పరీక్షల నిర్వహణలో లోపాలపై చర్యల్లో భాగంగా జూలైలోనే 47 మంది ఔెం అధికారుల సేవలను ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా మరో 600 మంది నిపుణులను తొలగించి కొత్త వారిని నియమించే ప్రక్రియ చేపట్టడంతో భారీ స్థాయిలో ప్రక్షాళన జరుగుతోంది. పరీక్షల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక చర్య చేపట్టింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అన్యాయ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు-2026ను పార్లమెంట్ ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాల్లో ఆమోదించింది. పేపర్ లీకేజీ కేసుల్లో కఠిన శిక్షలు, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, నిర్ణీత గడువులో విచారణ వంటి నిబంధనలను ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. పేపర్ లీకేజీ, నిరసన చేస్తున్న విద్యార్థులపై జూలై 20న జరిగిన పోలీసు చర్యల నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో తీవ్ర గందరగోళం నెలకొన్న తర్వాత ఈ బిల్లుకు ఆమోదం లభించింది. మొత్తంగా ఔెంలో చేపడుతున్న తాజా సంస్కరణలు పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రత, ప్రశ్నపత్రాల నాణ్యతను పెంచడమే లక్ష్యంగా సాగుతున్నాయి.

## సరుకు రవాణాకు భారీ ఊతం

దేశంలో రవాణా మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ, రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన నాలుగు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వీటి మొత్తం అంచనా వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. అదే సమయంలో బిహార్‌లోని ముజఫర్‌పూర్-సీతామఢి-సోన్బర్సా మార్గాన్ని నాలుగు లేన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేసేందుకు మరో రూ.3,590.73 కోట్ల ప్రాజెక్టుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కొత్తగా ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టులతో భారత రైల్వే నెట్‌వర్క్‌లో సుమారు 410 కిలోమీటర్ల మేర అదనపు లైన్లు అందుబాటులోకి రానున్నాయి. 2030-31 నాటికి ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బంగాల్? ఖరగ్‌పూర్ నుంచి ఒడిశాలోని భద్రక్ (రాణీతాల్) వరకు 173 కి.మీ. మేర నాలుగో లైన్ నిర్మించనున్నారు. భద్రక్-హరిదాస్‌పూర్ మధ్య 75 కి.మీ. మేర మరో నాలుగో లైన్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని గుమ్మిడిపూండి నుంచి తమిళనాడులోని గూడూరు వరకు 90 కి.మీ. మేర మూడో, నాలుగో లైన్లను నిర్మించనున్నారు. ఒడిశాలోని కటక్ నుంచి పరదీప్ (బడబంధ) వరకు 72 కి.మీ. మేర మూడో, నాలుగో లైన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులు బంగాల్, ఒడిశా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది జిల్లాలను కవర్ చేయనున్నాయి. సుమారు 6,448 గ్రామాలకు రైలు కనెక్టివిటీ మెరుగుపడనుంది. దాదాపు 60 లక్షల మంది ప్రజలు ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రయోజనం పొందుతారని కేంద్రం తెలిపింది.

**సరుకు రవాణాకు భారీ ఊతం**

ఈ మార్గాలు బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఇనుము-ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్, ఆహార ధాన్యాల వంటి సరుకుల రవాణాకు కీలకమైనవి. లైన్ల విస్తరణతో ఏటా 76 మిలియన్ టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని కేంద్రం అంచనా వేసింది. పర్యాటక రంగానికీ ఈ ప్రాజెక్టులు ఉపయోగపడనున్నాయి. కుల్దిహా వన్యప్రాణి అభయారణ్యం, భితర్‌కణిక జాతీయ ఉద్యానవనం, చంద్రభాగ, తలసరి-ఉదయ్‌పూర్, చాందీపూర్ బీచ్, పులికాట్ సరస్సు, నెలపట్టు పక్షుల అభయారణ్యం, లలిత్‌గిరి తదితర పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడనుంది. రైల్వే పర్యావరణహిత, ఇంధన సామర్థ్యం కలిగిన రవాణా మార్గమని కేంద్రం తెలిపింది. ఈ ప్రాజెక్టుల వల్ల ఏటా సుమారు 13 కోట్ల లీటర్ల చమురు దిగుమతి తగ్గడంతో పాటు 65 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని అంచనా వేసింది. ఇది సుమారు 2.60 కోట్ల చెట్లను నాటినంత ప్రయోజనంతో సమానమని పేర్కొంది.

**బిహార్‌లో ఎన్‌హెచ్-22 విస్తరణ**

ఇక బిహార్‌లో ముజఫర్‌పూర్-సీతామఢి-సోన్బర్సా మధ్య 82.578 కి.మీ. పొడవైన ఎన్‌హెచ్-22ను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్?ఏఎం)లో చేపట్టే ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.3,590.73 కోట్లు. ఈ రహదారి భారత్-నేపాల్ సరిహద్దులోని సోన్బర్సాను ముజఫర్‌పూర్‌లోని ఎన్‌హెచ్-27తో అనుసంధానించనుంది. దీంతో ముజఫర్‌పూర్, బరౌనీ వంటి ఆర్థిక కేంద్రాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గంగానది పరివాహక ప్రాంతంలోని సరుకు రవాణా కేంద్రాలకు అనుసంధానం బలోపేతం కానుంది. నేపాల్ సరిహద్దులోని భిఠామోర్ ల్యాండ్ పోర్టు ద్వారా ప్రయాణికులు, సరుకుల రాకపోకలకు కూడా ఈ రహదారి కీలకం కానుంది.

**ఏడు వంతెనలు- మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు**

ప్రాజెక్టులో ఏడు ప్రధాన వంతెనలు, మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. వీటిలో బాగ్మతీ నదిపై 340 మీటర్ల పొడవైన ప్రధాన వంతెన కూడా ఉంది. ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు 1,170 మీటర్లు, 270 మీటర్ల పొడవైన రెండు ఫ్లైఓవర్లు నిర్మించనున్నారు. ముజఫర్‌పూర్, ముక్సుద్‌పూర్, రున్నీ సైద్‌పూర్, తుమ్మా, డుమ్రా, భూతాహీ, సోన్బర్సా వంటి జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి.. సురక్షితమైన, వేగవంతమైన రాకపోకలకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని కేంద్రం తెలిపింది.

## పీఎం కేర్స్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలి

పీఎం కేర్స్ నిధులపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు పీఎం కేర్స్ ఫండ్‌లోని నిధులను వినియోగించాలని డిమాండ్ చేశారు. తాను నిజంగానే కేర్ తీసుకుంటున్నానని ప్రధాని నరేంద్ర మోదీ నిరూపించుకోవాలని అన్నారు. పాఠశాలలకు వెళ్లేందుకు సరైన రోడ్లు, తరగతి గదుల్లో బెంచీలు, తాగునీరు వంటి కనీస సదుపాయాల కోసం దేశంలోని పిల్లలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పీఎం కేర్స్ ఫండ్‌లో వేల కోట్ల రూపాయలు ఉన్నప్పుడు వాటిని పాఠశాలల అభివృద్ధికి ఎందుకు ఉపయోగించకూడదని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'తాజా ఆడిట్ నివేదిక ప్రకారం, 2025 మార్చి 31 నాటికి పీఎం కేర్స్ ఫండ్? మొత్తం నిల్వ రూ.8,452 కోట్లుగా ఉంది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ.7,173 కోట్లుగా ఉంది. పాఠశాలలకు వెళ్లేందుకు సరైన రోడ్లు, తరగతి గదుల్లో బెంచీలు, తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త పాఠశాలల కోసం ఈ నిధులను ఎందుకు ఉపయోగించడం లేదు? ఒక మంచి మౌలిక వసతులతో కూడిన మోడల్ స్కూల్ నిర్మాణానికి సుమారు రూ.8 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తే, రూ.8,500 కోట్లతో వెయ్యికి పైగా హైటెక్ పాఠశాలలను నిర్మించే అవకాశం ఉంది. కానీ అలా జరగడం లేదు. ఇటువంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు' అని దీప్కే ప్రశ్నించారు.

**గ్రామీణ పాఠశాలల్లో దుస్థితి**

మహారాష్ట్రలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల తాను సందర్శించిన పాఠశాలల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని దీప్కే ఆరోపించారు. కనీస సౌకర్యాలు ఎందుకు లేవని అధికారులను ప్రశ్నించగా, నిధుల కొరత ఉందని సమాధానం ఇచ్చారని తెలిపారు. ఒకవైపు పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు నిధులు లేవని అధికారులు చెబుతుండగా, మరోవైపు పీఎం కేర్స్ ఫండ్‌లో వేల కోట్ల రూపాయలు ఉన్నాయని ఆయన అన్నారు. ఆ నిధులను పిల్లల విద్య కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మరో పోస్ట్?లో గ్రామీణ పాఠశాలల దుస్థితిని చూపించేలా మురికిగా ఉన్న మరుగుదొడ్డి, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం ఫొటోలను కూడా దీప్కే సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. పీఎం కేర్స్ నిధులను మంచి పనికి ఉపయోగించవచ్చు అంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీఎం కేర్స్ నిధులను ప్రజల కోసం, ముఖ్యంగా పేద పిల్లల విద్య, పాఠశాలల అభివృద్ధి కోసం ఉపయోగించాలని దీప్కే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. పిల్లలు మంచి పాఠశాలలు, మెరుగైన సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని, అందుబాటులో ఉన్న నిధులను వారి భవిష్యత్తు కోసం వినియోగించాలని అన్నారు. ప్రధాని నిజంగా పిల్లల గురించి పట్టించుకుంటున్నారని చూపించాలని వ్యాఖ్యానించారు. తాజా ఆడిట్ నివేదిక ప్రకారం, పీఎం కేర్స్ ఫండ్‌లోని మొత్తం రూ.8,452 కోట్లలో సుమారు రూ.7,846 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉన్నాయని, మరో రూ.605 కోట్లు సేవింగ్స్ బ్యాంక్ ఖాతాల్లో ఉన్నాయని వెల్లడైంది.

## 2027 ఎన్నికలే లక్ష్యం..

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తన వ్యూహాలకు పదును పెట్టారు. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, గతంలో 2007లో తనకు చారిత్రక విజయాన్ని అందించిన "దళిత-బ్రాహ్మణ" సామాజిక సమీకరణాన్ని ఆమె తిరిగి తెరపైకి తెస్తున్నారు. వరుస ఓటములతో కుదేలైన పార్టీని గట్టెక్కించేందుకు ఈ పాత ఫార్ములానే సరైన మార్గమని ఆమె విశ్వసిస్తున్నారు.

ఈ వ్యూహంలో భాగంగా, పార్టీలో కీలక నేత, తన అత్యంత సన్నిహితుడైన సతీశ్ చంద్ర మిశ్రాకు మాయావతి అదనపు బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన, ఇకపై పార్టీకి సంబంధించిన లీగల్, మీడియా విభాగాలకు కూడా నేతృత్వం వహించనున్నారు. అలాగే, కేంద్రం ఎన్నికల సంఘానికి సంబంధించిన వ్యవహారాలను సైతం ఆయనే పర్యవేక్షిస్తారని మాయావతి ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో మిశ్రా పాత్ర అత్యంత కీలకం కానుందని ఆమె స్పష్టం చేశారు.

# హస్తంలో లొల్లి



-మొదటిపేజీ తరువాయి

జడ్చర్ల, వనపర్తి, ఎల్బీనగర్... ఇలా రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఏదో ఒక నియోజకవర్గంలో పార్టీ నేతల మధ్య విభేదాలు బయటపడుతూనే ఉన్నాయి. వీటిని పరిష్కరించడం, పార్టీ నేతలను సమన్వయం చేయడంలో రాష్ట్ర పార్టీ పక్షాన ఏం ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల తర్వాత అసమ్మతి స్వరాలు క్రమంగా పెరుగుతున్నాయి. అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువని చెప్పుకునే గ్రాండ్ ఓల్డ్ పార్టీకి తెలంగాణలోని ప్రతి జిల్లాలో ఏదో నియోజకవర్గంలో తలనొప్పులు బహిరంగంగానే బయటపడుతున్నాయి. ఇప్పటికే పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ పేరుతో సతమతమవుతున్న కాంగ్రెస్‌లో తాజా గొడవలు మరింత చిచ్చు రేపుతున్నాయి. వనపర్తి అసెంబ్లీ పరిధిలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి మధ్య విభేదాలు తీవ్రతరమవుతున్నాయి. ఈ విషయంలో ఏకంగా చిన్నారెడ్డికి క్రమశిక్షణా కమిటీ నోటీసులు జారీ చేయాల్సి వచ్చింది. మరోవైపు తుంగతుర్తిలో ఎమ్మెల్యే వర్సెస్ స్థానిక నాయకత్వం పంచాయతీ ఇంకా సమసిపోలేదు. ఇప్పటికే పాలకుర్తి, గజ్వేల్ నియోజకవర్గాల్లోని అంతర్గత గొడవలతో ఫిర్యాదుల మీద ఫిర్యాదులు గాంధీభవన్‌కు చేరాయి. ఈ రెండు నియోజకవర్గాల్లోని నేతలతో పార్టీ క్రమశిక్షణా కమిటీ పలుమార్లు భేటీ అయి విచారణ జరిపింది. అయినా ఇక్కడి పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం.

**ఆదిలాబాద్‌లో బాహాబాహి**

ఎల్బీనగర్ నియోజకవర్గంలో అయితే ఈశ్వరమ్మ యాదవ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి వర్గాలు ఏకంగా ఇళ్ల ముందు ఆందోళనల వరకు వెళ్లాయి. వీటితోపాటు ఇటీవల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో జరిగిన జిల్లా పీఏసీ సమావేశంలో ఆదిలాబాద్ స్థానిక నేతలు బాహాబాహీకి దిగారు. దీంతో ఇరువర్గాలకు పీసీసీ షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సి వచ్చింది. మరోవైపు అసలు తమకు అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో ప్రాధాన్యతే లేదని ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు వాపోతున్నారు. బీజేపీ నేతలు చెప్పిన మాట వింటున్నారే తప్ప తమను పట్టించుకోవడం లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు బహిరంగ వేదికపైనా వ్యాఖ్యానించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటికితోడు బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు వచ్చిన చోట్ల ఈ విభేదాలు నివురుగప్పిన నిప్పులా ఎప్పుడు అవకాశం ఉంటే అప్పుడు బయటపడుతున్నాయి.

ఇటీవల పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు నిరసనకు దిగారు. ఎమ్మెల్యేలు, పార్టీ నేతల మధ్య విభేదాలు ఇలా ఉంటే పార్టీ అధిష్టానం నియమించిన డీసీసీ అధ్యక్షుల్లో కొంత మందికి స్థానిక పార్టీ నాయకత్వం అసలు సహకరించడమే లేదు. ఇటీవల కాలంలో ముగ్గురు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన డీసీసీ అధ్యక్షులను మార్చాలనే నిర్ణయం తీసుకున్నారనే చర్చ కూడా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత చర్చకు దారితీస్తోంది. ఇప్పుడు తాజాగా తాజాగా మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు పార్టీ ధిక్కారం ఇటీవలి కాలంలో షరా మామూలే అయిపోయిందనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

**సీఎంకు నేరుగా అసమ్మతి సెగ**

కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి, అసంతృప్తి సహజమే అయినా ఇటీవలి కాలంలో సీఎం రేవంత్‌రెడ్డికి కూడా ఈ సెగ నేరుగానే తగులుతోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన వైఖరిని ఖండిస్తూ, పాలనను వేలెత్తి చూపుతూ, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలను తప్పుపడుతూ కొందరు పార్టీ నేతలు బహిరంగ వ్యాఖ్యలు చేస్తుండగా, మరికొందరు పార్టీలోనే అంతర్గతంగా చక్రం తిప్పుతూ రేవంత్‌కు చెక్ పెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్ టార్గెట్‌గానే మాట్లాడుతున్నారు. అధికారంలో ఉన్నవారు వేలకోట్లు సంపాదించుకుంటూ ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5లక్షలు ఇవ్వడానికి సవాలక్ష నిబంధనలు పెడుతున్నారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారన్నది బహిరంగ రహస్యమేనని పార్టీ వర్గాలంటున్నాయి.

ఇక, తనకు తెలియకుండానే రైస్‌మిల్లులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించడం గురించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంతర్గతంగా పావులు కదిపారని, అందులో భాగంగానే ఇటీవల ఢిల్లీలో జరిగిన పీసీసీ సమన్వయ కమిటీ సమావేశం జరిగిందనే చర్చ పార్టీలో జరుగుతోంది. మరోవైపు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు కూడా ఈ కోవలోనే చర్చనీయాంశమవుతున్నాయి. ఇది కాంగ్రెస్ పార్టీ వల్ల వచ్చిన ప్రభుత్వమని, కీలక నిర్ణయాల్లో పార్టీ జోక్యం ఉంటుందని స్పష్టం చేయడం ద్వారా రేవంత్‌కు చెక్ పెట్టే జాబితాలోకి ఆయన కూడా చేరారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కూడా అవకాశం దొరికినప్పుడల్లా ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే తాజాగా వరంగల్ జిల్లా మంత్రి కొండా సురేఖ కుమార్తె నేరుగా సీఎం పేరును ఉటంకిస్తూ ఆయనకే నేరుగా సవాల్ విసిరిన నేపథ్యంలో అసలు కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. పార్టీలో ఎవరికీ సరైన పట్టు లేదన్న చర్చ సాగుతోంది.

**మంత్రికి నోటీసులు**

సుస్మితా పటేల్ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె తల్లి, దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండాసురేఖకు పీసీసీ క్రమశిక్షణకమిటీ నోటీసులు జారీ చేసింది. సుస్మిత వ్యాఖ్యలపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అదేవిధంగా మాజీ మంత్రి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి కూడా క్రమశిక్షణ నోటీసులు జారీ అయ్యాయి. ఇటీవల వనపర్తిలో చేసిన పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు, ఎమ్మెల్యే మేఘారెడ్డిపై అనుచిత ప్రసంగాల గురించి మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఈ నోటీసుల్లో పార్టీ ఆదేశించింది. ఎల్బీనగర్ నియోజకర్గంలో బీసీ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్‌నుద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన పార్టీ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పార్టీ క్రమశిక్షణ కమిటీ ప్రకటించడం గమనార్హం.

# రాష్ట్రం ఆదాయం కంటే అప్పుల్లోనే ఎక్కువ

-మొదటిపేజీ తరువాయి

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.58,458.71 కోట్ల మేర అప్పులు సేకరించాలని వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసింది. ప్రభుత్వం జూలై నాటికి రూ.33,729.98 కోట్ల రుణాలను సేకరించింది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలలు ఏప్రిల్ నుంచి జూలై వరకు వచ్చిన గణాంకాలను గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే.. ప్రభుత్వ ఖజానాపై పెరుగుతున్న ఒత్తిడిని సూచిస్తున్నది. 2026-27 ఏప్రిల్-జూలై మధ్య రాష్ట్రానికి రూ.59,642.62 కోట్ల రెవెన్యూ రాబడి వచ్చింది. నిరుడు ఇదే నాలుగు నెలల్లో వివిధ రాబడి విభాగాల నెలవారీ గణాంకాల మొత్తం సుమారు రూ.50,270.25 కోట్లు. అంటే ఈ ఏడాది రెవెన్యూ రాబడిలో దాదాపు రూ.9,372.37 కోట్ల (18.64 శాతం) పెరుగుదల నమోదైంది. అదే సమయంలో రెవెన్యూ వ్యయం రూ.78,909.45 కోట్లకు చేరింది. గత ఏడాది ఏప్రిల్ -జూలైలో ఇదే వ్యయం సుమారు రూ.62,835.02 కోట్లు. అంటే ఖర్చు రూ.16,074.43 కోట్లు, 25.58 శాతం పెరిగింది. ఆదాయం 18.64 శాతం ఉంటే, ఖర్చు మాత్రం 25.58 శాతం ఉండటం ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ లోపాన్ని ఎత్తిచూపుతున్నది.



**పన్నుల ద్వారా రూ.53 వేల కోట్లు**

ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరు పన్నులే. జూలై వరకు పన్ను ఆదాయం రూ.53,004.40 కోట్లు. నిరుడు ఏప్రిల్-జూలైలో ఈ మొత్తం సుమారు రూ.48,145.57 కోట్లు. అంటే రూ.4,858.83 కోట్ల మేర, 10.09 శాతం పెరిగింది. అంటే పన్నుల వసూళ్లలో పెద్దగా క్షీణత లేకపోయినా.. ఆ డబ్బు ఎకడికి వెళ్తున్నది అన్నదే ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. పన్నేతర ఆదాయం ఈ ఏడాది జూలై వరకు రూ.4,274.55 కోట్లు. నిరుడు ఏప్రిల్ -జూలై నెలవారీ మొత్తాలు కలిపితే కేవలం రూ.1,334.21 కోట్లు. అంటే ఒక ఏడాదిలో రూ.2,940.34 కోట్ల మేర, ఏకంగా 220.38 శాతం పెరుగుదల నమోదైంది. గ్రాంట్లు, కాంట్రిబ్యూషన్లూ రూ.2,363.67 కోట్లకు చేరాయి. నిరుడు ఇదే కాలంలో సుమారు రూ.790.47 కోట్లతో పోలిస్తే దాదాపు 199 శాతం పెరుగుదల. అయినా ఖర్చుల వేగం పెరుగుదల కారణంగా ఖజానా ఒత్తిడి తగ్గలేదు.

**అప్పులపై ఆధారం**

జూలై నాటికి అప్పులు, ఇతర లయబిలిటీస్ (నికర) రూ.33,729.98 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఏప్రిల్ -జూలైలో ఇదే నాలుగు నెలల నెలవారీ మొత్తాలు సుమారు రూ.24,669.86 కోట్లు. అంటే నికర అప్పుల భారం రూ.9,060.12 కోట్లు, 36.73 శాతం పెరిగింది. బడ్జెట్‌లో 2026-27 ఏడాదికి నికర అప్పులు, ఇతర బాధ్యతల అంచనా రూ.58,458.71 కోట్లు కాగా.. కేవలం నాలుగు నెలల్లోనే 57.70 శాతానికి చేరాయి. ఏడాదిలో నాలుగు నెలలే పూర్తయ్యాయి. ఇంకా ఎనిమిది నెలలు మిగిలి ఉండగానే అప్పులు 60 శాతానికి చేరాయి. ఇది ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికపై అవగాహన లేదని స్పష్టంగా తెలియజేస్తున్నది.

**రెవెన్యూ లోటు రూ.19,266.83 కోట్లు**

జూలై వరకు రాష్ట్ర రెవెన్యూ రాబడి రూ.59,642.62 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం రూ.78,909.45 కోట్లుగా నమోదైంది. దీంతో తొలి నాలుగు నెలల్లోనే రూ.19,266.83 కోట్ల రెవెన్యూ లోటు నమోదైంది. 2026-27 మొత్తం బడ్జెట్‌లో రెవెన్యూ మిగులు రూ.6,857.76 కోట్లు ఉంటుందని అంచనా వేయగా.. నాలుగు నెలల్లోనే దానికి పూర్తి భిన్నంగా రూ.19,266.83 కోట్ల లోటు నమోదవడం ఆందోళనకరం. వ్యయ విభాగంలో అత్యంత గమనార్హమైన అంశం పెన్షన్ల ఖర్చు. జూలై వరకు పెన్షన్లపై రూ.10,492.35 కోట్లు ఖర్చయ్యాయి. నిరుడు ఏప్రిల్ - జూలైలో ఇదే ఖర్చు సుమారు రూ.6,149.96 కోట్లు. అంటే కేవలం ఏడాదిలో రూ.4,342.39 కోట్ల పెరుగుదల.. 70.61 శాతం ఎగబాకింది. మొత్తం ఏడాది పెన్షన్ బడ్జెట్ రూ.14,736.56 కోట్లు కాగా.. 4నెలల్లోనే 71.20 శాతం ఖర్చయింది. జీతాల ఖర్చూ పెరుగుతున్నది. సిబ్బంది జీతాలు, వేతనాలపై జూలై వరకు రూ.17,874.35 కోట్లు ఖర్చయ్యాయి. నిరుడు ఇదే కాలంలో రూ.15,961.63 కోట్లు. అంటే రూ.1,912.72 కోట్లు, 11.98 శాతం పెరుగుదల నమోదైంది. 2026-27 బడ్జెట్‌లో జీతాల కోసం రూ.48,358.21 కోట్లు కేటాయించగా.. నాలుగు నెలల్లో 36.96 శాతం ఇప్పటికే ఖర్చయింది.

**ఫిసల్ లోటు రూ.33,729.98 కోట్లు**

జూలై వరకు మొత్తం రాబడులు రూ.93,388.05 కోట్లు. ఇందులో రెవెన్యూ రాబడితోపాటు మూలధన రాబడులు, ముఖ్యంగా అప్పులు కీలక పాత్ర పోషించాయి. మొత్తం వ్యయం రూ.88,182.10 కోట్లుగా నమోదైంది. అదనంగా రుణాలు, అడ్వాన్సుల పంపిణీ రూ.5,205.95 కోట్లు. ఫలితంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో రెవెన్యూ లోటు రూ.19,266.83 కోట్లు, ఫిసల్ లోటు రూ.33,729.98 కోట్లు, ప్రాథమిక లోటు రూ.23,197.62 కోట్లుగా నమోదయ్యాయి. ప్రభుత్వ ఆదాయం పెరిగిందని చెప్పుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ.. ఆదాయం కంటే వేగంగా వ్యయం పెరుగుతున్నది. పనుల ద్వారా వచ్చే ఆదాయం 10 శాతం పెరిగితే, రెవెన్యూ వ్యయం 25.58 శాతం పెరిగింది. నికర అప్పులు 36.73 శాతం పెరిగాయి. పెన్షన్ల భారం ఏకంగా 70.61 శాతం పెరిగింది. ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే నాలుగు నెలల్లోనే అప్పులకు 57.70 శాతం, పెన్షన్లకు 71.20 శాతం, సబ్సిడీలకు 43.47 శాతం కేటాయింపులు వినియోగమయ్యాయి. ప్రభుత్వం ఇకపై ఎంత ఆదాయం వచ్చింది అన్నదానికే పరిమితం కాకుండా.. అందులో ఎంత శాతం అప్పుల ద్వారా వచ్చింది? ఎంత మొత్తం ఉత్పాదక ఆస్తుల సృష్టికి వెళ్తున్నది? ఎంత మొత్తం జీతాలు, పెన్షన్లు, వడ్డీలు, సబ్సిడీలకే కరిగిపోతున్నది? అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉన్నదని ఆర్థిక నిపుణులు కోరుతున్నారు.

**కాగ్ గణాంకాల ప్రకారం..జూలై నాటికి రాష్ట్ర ఆదాయ వ్యయాలు (రూ.కోట్లలో) శాతం**

రెవెన్యూ రాబడి: 59,642.62 24.72
పన్ను రాబడి: 53,004.40 29.22
పన్నేతర ఆదాయం: 4,274.55 11.96
కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు: 2,363.67 9.78
ఓపెన్ మార్కెట్ రుణాలు: 33,729.98 57.70
మొత్తం రాబడులు: 93,388.05 31.00
రెవెన్యూ వ్యయం: 78,909.45 33.66
మూలధన వ్యయం: 9,272.65 19.62
రెవెన్యూ లోటు:-19266.83 -280.95
ద్రవ్యలోటు: -33729.98 57.70

## కొత్త వ్యూహంతో కమలం



-మొదటిపేజీ తరువాయి

కె. లక్ష్మణ్, డీకే అరుణలను జాతీయ కార్యవర్గం నుంచి తప్పించడం కేవలం పరిపాలనా మార్పు కాదు. పార్టీ వర్గాల ప్రకారం ఇది తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించే వ్యూహంలో భాగం. జాతీయ స్థాయి బాధ్యతల నుంచి విముక్తి చేయడం ద్వారా వారిని రాష్ట్ర స్థాయి పనులపై పూర్తి శ్రద్ధ పెట్టే అవకాశం కల్పించింది. ఇది అంతర్గత సమతుల్యతను కాపాడుతూ, రాష్ట్ర కార్యాచరణను వేగవంతం చేసే ప్రయత్నంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.నవంబర్ నుంచి తెలంగాణపై బీజేపీ పూర్తి దృష్టి పెట్టనుంది. ఈ సమయంలో రాష్ట్ర కమిటీలో బండి సంజయ్, ఈటల రాజేందర్‌లకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సమాచారం. ఇది అనుభవజ్ఞులైన నాయకులను ముందుకు తీసుకువచ్చి, సంస్థాగతంగా, రాజకీయంగా బలమైన బృందాన్ని తయారు చేస్తుంది. 2023 ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, మరింత సమన్వయంతో కార్యాచరణ సాగించాలన్న ప్రణాళికతో ముందుకెళ్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర, బీజేపీ మూడో స్థానంలో ఉంది.

2028 ఎన్నికల నాటికి త్రిముఖ పోరులు బిజెపిని ముందు నిలిపేలా అధిష్టానం వ్యూహాత్మకంగా పావులు కలుగుతుంది. బీజేపీకి ఇంకా విస్తృత సామాజిక బేస్, స్థిరమైన నాయకత్వం, స్థానిక సమస్యలపై స్పష్టమైన ప్రత్యామ్నాయం అవసరం. 10 మెన్ కమిటీ, నాయకత్వ సర్దుబాట్లు, నవంబర్ నుంచి పూర్తి ఫోకస్.. ఇవన్నీ దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా కనిపిస్తున్నాయి. 2028 లక్ష్యం చాలా దూరంగా ఉన్నప్పటికీ, ఇప్పటి నుంచే సంస్థాగత పునాదులు వేయాలనేది అధిష్టానం ఆలోచన.బీజేపీ తెలంగాణలో కేవలం ప్రతిపక్ష పాత్రకే పరిమితం కాకుండా, అధికార పార్టీగా మార్చాలని స్పష్టమైన లక్ష్యంతో అధినాయకత్వం చర్యలు చేపట్టింది. ఎందుకు అవసరమైన వ్యూహాలతో ముందుకు కదులుతోంది. ఈ వ్యూహాలు ఎంతవరకు విజయవంతమవుతాయో రాబోయే రోజుల్లో స్పష్టత వస్తుంది.

## రూ.వందలోపే ఒక్కరోజులో చుట్టి రావొచ్చు!



దైనందిన జీవితంలో రొటీన్‌కు భిన్నంగా వీకెండ్స్‌లో ఎక్కడికైనా వెళ్లాలని అనుకుంటున్నారా? ఎక్కువ ప్రయాస పడకుండా, తక్కువ ఖర్చుతోనే ప్రయాణం చేస్తూ కొత్త ప్రదేశాలను చూడాలని కోరుకుంటున్నారా? అయితే మీ బైక్‌లు, కార్లను పక్కన పెట్టాల్సిందే! మన రైల్వే వ్యవస్థను ఉపాయంగా వినియోగించుకోగలిగితే రాష్ట్ర నలుమూలల్లోని ప్రకృతి అందాలు, చారిత్రక కోటలు, పర్యాటక ఆకర్షణలను తక్కువ ఖర్చుతోనే త్వరగా సందర్శించవచ్చు.

**రూ.వందతోనే వెళ్లి రావొచ్చు!**

వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని ఆధ్యాత్మిక, చారిత్రక వారసత్వ కట్టడాలను వీక్షించి ఒకేరోజు విభిన్న అనుభూతులు పొందొచ్చు. ఇక్కడికి వెళ్లడానికి సికింద్రాబాద్ నుంచి కాజీపేట లేదా వరంగల్‌కు వెళ్లే ట్రైన్ టికెట్ ధర రూ.50 కంటే తక్కువగానే ఉంటుంది. ప్రయాణానికి సుమారు రెండున్నర గంటల సమయం పడుతుంది. ఉదయం వేళల్లో కృష్ణా ఎక్స్‌ప్రెస్, శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడికి చేరుకున్నాక ఆటో, క్యాబుల ద్వారా హనుమకొండలోని వేయి స్తంభాల గుడి, భద్రకాళి ఆలయం, వరంగల్ ఖిల్లాను సందర్శించవచ్చు. విశాఖపట్నం, విజయవాడ నుంచి హైదరాబాద్?కు వచ్చే రైళ్లు ప్రతి గంటకూ అందుబాటులో ఉంటాయి. దీంతో రాత్రి వేళల్లో తిరుగు ప్రయాణం చేయడానికి కూడా సులభమవుతుంది.

**ట్రెక్కింగ్, ఫొటోగ్రఫీకి కేరాఫ్**

హైదరాబాద్‌కు సమీపంలో, తక్కువ ఖర్చుతో సాహసోపేతమైన ట్రెక్కింగ్ ఎక్స్ పీరియన్స్ చేయాలనుకునే యువతకు భువనగిరి ఒక అద్భుతమైన ఎంపిక. సికింద్రాబాద్ జంక్షన్ నుంచి భువనగిరి స్టేషన్‌కు కేవలం 45 కిలోమీటర్లు దూరం మాత్రమే. జనరల్ క్లాస్ టికెట్ ధర రూ.30 నుంచి రూ.45 మధ్య ఉంటుంది. ప్రయాణానికి కేవలం 35 నుంచి 45 నిమిషాలు పడుతుంది. ఉదయాన్నే కృష్ణా ఎక్స్‌ప్రెస్ లేదా ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లొచ్చు. భువనగిరి రైల్వే స్టేషన్‌లో దిగిన తర్వాత కోట బేస్? కేవలం ఒక కిలోమీటర్ దూరంలోనే ఉంటుంది. 300 అడుగుల ఎత్తు ఉండే ఈ భారీ ఏకశిలా కొండను ఎక్కడం ఒక అద్భుతమైన అనుభూతినిస్తుంది. కొండ పైనుంచి కనిపించే దృశ్యాలు, చుట్టూ ఉన్న పచ్చదనం, నిజాం కాలం నాటి కోటలు, రాతి గోడలు ఫొటోగ్రఫీకి కేరాఫ్? అడ్రస్?గా నిలుస్తున్నాయి. తిరుగు ప్రయాణంలో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ లేదా లోకల్ మెమూ ట్రైన్?లో సాయంత్రం కల్లా హైదరాబాద్ చేరుకోవచ్చు.

**బిద్రీవేర్ వస్తువులు ప్రత్యేక ఆకర్షణ**

నాంపల్లి లేదా సికింద్రాబాద్ నుంచి బీదర్‌కు టికెట్ ధర రూ.50లోపే ఉంటుంది. ప్రయాణానికి సుమారు 3.15 గంటల సమయం పడుతుంది. ఉదయాన్నే నాంపల్లి నుంచి మచిలీపట్నం-బీదర్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉంటుంది. బీదర్ రైల్వే స్టేషన్ నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలో బహమనీ సుల్తానుల కాలం నాటి బీదర్ కోట, రంగీన్ మహల్?ను సందర్శించవచ్చు. ఈ కోట నిర్మాణ శైలి, భారీ ఫిరంగులు ఆనాటి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తాయి. ఇక్కడ సంప్రదాయ 'బిద్రీవేర్' లోహపు హస్తకళా వస్తువులు కొనుగోలు చేయడం ఓ స్పెషల్ అట్రాక్షన్. తిరుగు ప్రయాణం కోసం సాయంత్రం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉంటుంది.

రూ.40తో వికారాబాద్ చేరుకోవచ్చు

సికింద్రాబాద్ లేదా నాంపల్లి స్టేషన్ల నుంచి వికారాబాద్ జంక్షన్‌కు జనరల్? టికెట్ ధర కేవలం రూ.40 మాత్రమే. గంటన్నరలో అక్కడికి చేరుకోవచ్చు. శంకరపల్లి, గొల్లగూడ మీదుగా రైలు వెళ్తున్నప్పుడు కిటికీ పక్కన కూర్చున్న ప్రయాణికులకు చల్లని గాలులు, పచ్చని పొలాలు, చెట్లతో ప్రకృతి సోయగాలు స్వాగతం పలుకుతాయి. వికారాబాద్ జంక్షన్‌లో దిగిన తర్వాత స్థానిక ఆటోలు లేదా ఆర్టీసీ బస్సుల ద్వారా కేవలం 15 నిమిషాల్లో అనంతగిరి కొండలను చేరుకోవచ్చు.

**ప్రతి గంటకో రైలు వెళ్తుంది**

అనంతగిరి కొండలపై ఉన్న అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రశాంతమైన వాతావరణంలో గడపవచ్చు. అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్, కోట్‌పల్లి రిజర్వాయర్‌లో కయాకింగ్ చేయడం ఇక్కడి అదనపు ఆకర్షణలు. ఉదయం వేళ సికింద్రాబాద్ స్టేషన్ నుంచి పల్నాడు ఎక్స్‌ప్రెస్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉంటాయి. వీటితో పాటు మధ్యాహ్నం వరకు ప్రతి గంటకు ప్యాసింజర్, ఇంటర్‌సిటీ రైళు నడుస్తాయి. తిరుగు ప్రయాణం కోసం సాయంత్రం వేళలో కృష్ణా ఎక్స్‌ప్రెస్, మన్మాడ్ ఎక్స్‌ప్రెస్, స్థానిక ప్యాసింజర్ రైళ్లు అందుబాటులో ఉంటాయి.

# సంపాదకీయం

## ఉరికి బదులు ఇంజెక్షన్...

భారతదేశంలో మరణశిక్ష అమలు విధానంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు చెప్పింది. భారతదేశంలో మరణశిక్ష అమలు విధానంపై మరోసారి కీలక చర్చ తెరపైకి వచ్చింది. ఉరిశిక్షకు బదులుగా తక్కువ బాధాకరమైన, మరింత మానవీయమైన పద్ధతిని అమలు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంలో తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వం, నిపుణుల పరిశీలన, న్యాయస్థానం ముందున్న రాజ్యాంగపరమైన ప్రశ్నలపై ఆధారపడనుంది.జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారిస్తోంది. న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న ఉరిశిక్ష విధానాన్ని సవాల్ చేశారు. ఉరి ద్వారా మరణశిక్ష అమలు చేయడం క్రూరమైన, అమానవీయమైన పద్ధతిగా మారే అవకాశం ఉందని ఆయన వాదించారు. మరణశిక్ష విధించిన వ్యక్తికి కూడా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించే గౌరవంతో జీవించే హక్కు, దానికి అనుబంధంగా గౌరవప్రదమైన ప్రక్రియకు సంబంధించిన హక్కులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.పిటిషనర్ ప్రధానంగా ఉరిశిక్షకు ప్రత్యామ్నాయంగా ప్రాణాంతక ఇంజెక్షన్ వంటి పద్ధతులను పరిశీలించాలని కోరారు. అంతేకాకుండా కాల్చివేత, విద్యుదాఘాతం, గ్యాస్ ఛాంబర్ వంటి ఇతర పద్ధతులను కూడా తన పిటిషన్‌లో ప్రస్తావించారు. అయితే ఏ పద్ధతి నిజంగా తక్కువ బాధాకరమైనది, మానవీయమైనది అనే విషయాన్ని శాస్త్రీయ ఆధారాలతో పరిశీలించాల్సిన అవసరం ఉందని వాదించారు.ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యామ్నాయ పద్ధతుల అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టలేదు. గత విచారణల్లో నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, మరణశిక్ష అమలు కోసం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నట్లు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. వైద్య, న్యాయ రంగాలకు చెందిన నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది.2026 జనవరి 22న జరిగిన విచారణలో సుప్రీంకోర్టు వెంటనే తుది తీర్పు ఇవ్వకుండా ఆదేశాలను రిజర్వ్ చేసింది. పిటిషనర్, కేంద్ర ప్రభుత్వం తమ లిఖితపూర్వక వాదనలు సమర్పించేందుకు మూడు వారాల సమయం ఇచ్చింది.ఇదిలా ఉండగా, ప్రస్తుత చట్టపరమైన వ్యవస్థలో మరణశిక్ష అమలు విధానం ఉరిశిక్షగానే కొనసాగుతోంది. పాత అతీఖఅలోని సెక్షన్ 354(5)కు సమానమైన నిబంధన ప్రస్తుతం భారతీయ నాగరిక్ సురక్షా సంహిత లోని సెక్షన్ 393(5)లో ఉంది. మరణశిక్ష విధించిన వ్యక్తిని ఉరి ద్వారా మరణించే వరకు శిక్ష అమలు చేయాలని ఈ నిబంధన పేర్కొంటుంది. ఉరిశిక్ష రాజ్యాంగబద్ధతపై గతంలోనూ సుప్రీంకోర్టు పరిశీలన జరిపింది. 1983లో 'దీనా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో ఉరి ద్వారా మరణశిక్ష అమలు చేయడం రాజ్యాంగబద్ధమేనని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇప్పుడు పిటిషనర్ మాత్రం మారిన శాస్త్రీయ ప్రమాణాలు, మానవ హక్కుల దృక్పథం, గౌరవంతో కూడిన జీవితం అనే రాజ్యాంగ భావనల నేపథ్యంలో ఈ అంశాన్ని మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని వాదిస్తున్నారు.అయితే ప్రత్యామ్నాయ పద్ధతిని అమలు చేయడం అంత సులభమైన నిర్ణయం కాదు. ఏ విధానం తక్కువ బాధాకరమైనది? దాన్ని శాస్త్రీయంగా ఎలా నిర్ధారించాలి? వైద్య నిపుణుల పాత్ర ఎంతవరకు ఉండాలి? మరణశిక్ష విధించిన వ్యక్తికి అమలు పద్ధతిని ఎంచుకునే అవకాశం ఇవ్వాలా? వంటి అనేక ప్రశ్నలకు సమాధానం అవసరం. అందుకే ఈ కేసు కేవలం ఉరిశిక్షకు ప్రత్యామ్నాయం గురించిన వివాదంగా కాకుండా, మరణశిక్షను ఒక రాష్ట్రం ఎలా అమలు చేయాలి? శిక్ష అమలులోనూ మానవ గౌరవానికి స్థానం ఉందా? అనే కీలక రాజ్యాంగ ప్రశ్నగా మారింది.ప్రస్తుతం ఉరిశిక్షకు ప్రత్యామ్నాయ పద్ధతిని సుప్రీంకోర్టు అధికారికంగా ఆమోదించిందని చెప్పడం సరికాదు. కేంద్రం పరిశీలన, నిపుణుల అభిప్రాయాలు, పిటిషనర్ వాదనలు, రాజ్యాంగపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం ఈ వ్యవహారంలో తుది నిర్ణయం వెలువడాల్సి ఉంది.ఉరి తీయడానికి బదులుగా ప్రాణాలు తీసేందుకు తక్కువ నొప్పిని కలిగించే ప్రత్యామ్నాయ పద్ధతులను అమలు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. దేశంలో ఉరిశిక్ష అమలు విధానం యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది.ఉరితీయడం అనేది చాలా బాధాకరమైన, అమానవీయమైన పద్ధతి అని పిటిషనర్, న్యాయవాది రిషి మల్హోత్రా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఉరిశిక్ష అమలు చేసిన తర్వాత మరణించినట్లు ప్రకటించే మొత్తం ప్రక్రియకు 40 నిమిషాలకు పైగా పడుతుందని, అదే ప్రాణాంతక ఇంజెక్షన్ ఇవ్వడం లేదా కాల్చి చంపడం లాంటి పద్ధతుల ద్వారా ఐదు నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తవుతుందని ఆయన వివరించారు భవిష్యత్తులో శాస్త్రీయ, వైద్యపరమైన బలమైన ఆధారాలు లభిస్తే ఈ అంశాన్ని మరోసారి పరిశీలించే అవకాశం ఉందని తెలిపింది. ఉరిశిక్ష అమలులో ఉన్న ఇతర ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కావాలనుకుంటే ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసుకోవచ్చని సూచించింది.దీనిపై కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి స్పందిస్తూ, ప్రత్యామ్నాయ పద్ధతులను పరిశీలించడానికి ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు కోర్టుకు తెలిపారు. కాగా 2025 అక్టోబర్ 15న జరిగిన విచారణలో పాత పద్ధతిని మార్చడానికి కేంద్రం సుముఖంగా లేకపోవడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.దోషులకు ఉరి లేదా ఇంజెక్షన్ విధానాల్లో ఒకదాన్ని ఎంచుకునే ఆప్షన్ ఇవ్వాలన్న ప్రతిపాదన ఆచరణాత్మకంగా సాధ్యం కాదని కేంద్రం అఫిడవిట్‌లో పేర్కొంది. దీనిపై స్పందించిన కోర్టు, కాలంతో పాటు విషయాలు మారుతున్నాయని, పాత పద్ధతిని మార్చుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడమే అసలు సమస్య అని వ్యాఖ్యానించింది. ఈ కేసుకు సంబంధించి జనవరి 22నే విచారణ పూర్తి చేసిన సుప్రీంకోర్టు తాజాగా తన తీర్పును వెలువరించింది.

# దారికొచ్చిన జార్ఖండ్!

కేంద్ర విద్యామంత్రి రాజీనామా కోరుతూ వినూత్న తరహా నిరసనలతో, నిరాహార దీక్షలతో ఢిల్లీ జంతర్ మంతర్‌లో ఊహించని విజయం సాధించిన జెన్ జీ... రాంచీలో సైతం ఘన విజయం సాధించింది. జార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్––కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ (జేఎస్ఎస్సీ––సీజీఎల్) పరీక్షను రద్దు చేయటానికి ఎట్టకేలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అంగీకరించింది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రకటనతో ఉద్యమకారుల శిబిరం ఆనందోత్సాహాలతో పొంగిపోగా... రాష్ట్రంలో గత పన్నెండేళ్ల నుంచీ జరిగిన పరీక్షల్లో అవకతవకలు జరిగాయనీ, వాటిపై కూడా చర్యలు తీసుకోబోతున్నామనీ ఆయన చెప్పటం వేలాదిమంది ఉద్యోగుల జీవితాలను ప్రశ్నార్థకం చేసింది. ఆ నియామకాలన్నీ రద్దు చేస్తారా... చేస్తే దానికి అనుసరించే విధానమేమిటన్న ప్రశ్న ఇప్పుడందర్నీ వేధిస్తోంది. వీరుగాక తమ ఫలితాల కోసం ఎదురుచూస్తున్న వారున్నారు. అన్నీ పూర్తయి నియామకాల కోసం ఎదురుచూస్తున్న మరో 1,975 మంది వీరికి అదనం. తగిన విద్యార్హతలు గలవారంతా ప్రభుత్వోద్యోగం కోసం వెంపర్లాడతారు. ప్రయత్నం ఫలిస్తే జీవితంలో శాశ్వతంగా స్థిరపడిపోవచ్చని ఆశపడతారు. ఆ ఉద్యోగ భద్రత అలాంటిది మరి. కానీ ప్రభుత్వోద్యోగాలు వందల్లో ఉంటే, పోటీపడేవారు లక్షల్లో ఉంటారు. అందుకే తమ చదువులు ఎంతవరకూ పనికొస్తాయన్న భయాందోళనలు అభ్యర్థుల్లో సహజంగానే ఉంటాయి. ఈ పరిస్థితిని శిక్షణ సంస్థలు సొమ్ముచేసుకుంటాయి. లక్షలమంది వేలకు వేలు ఖర్చుచేస్తారు. తీరా ప్రశ్నపత్రాలు లీకయ్యాయని తెలిశాక అలాంటివారి గుండె రగిలిపోదా? ఈ ఆగ్రహావేశాలనుంచే జెన్ జీ ఉద్యమం పురుడు పోసుకుంది. కేంద్ర స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్ష అయినా, ఇప్పుడు జార్ఖండ్‌లో జరిగిన ఉద్యోగ నియామకాలైనా వివాదాస్పదంగా మారింది అందుకే. సమాజంలో, జీవితంలో అనిశ్చితి అలుముకున్న వర్తమానంలో అన్యాయం జరిగిందనుకున్నప్పుడు ఉద్యమాలు పోటెత్తడం అనివార్యమని గ్రహించక, యువత డిమాండ్లను అవగాహన చేసుకోక తమకు అలవాటైన పద్ధతుల్లో ఉద్యమాల్ని అణిచేద్దామని ఢిల్లీలోనూ, రాంచీలోనూ పాలకులు ప్రయత్నించారు. రెండుచోట్లా పాలక కూటములు వేర్వేరు. అవి పరస్పరం ప్రత్యర్థి పక్షాలు. అయినా వారి



చర్యల్లో సారూప్యత కనబడటం గమనించదగ్గది. రెండుచోట్లా చివరకు పాలకులు వాస్తవం గ్రహించక తప్పలేదు.

జార్ఖండ్‌లో ఉద్యోగ నియామక పోటీ పరీక్షలన్నిటినీ టీఎస్పార్ డేటా ప్రాసెసింగ్ ప్రైవేటు లిమిటెడ్(టీడీపీఎల్) నిర్వహిస్తూ వచ్చింది. ఈ సంస్థ జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ) కోసం ఇంతవరకూ 10 పరీక్షలు, జెఎస్ఎస్సీకి 5 నిర్వహించింది. వీటిద్వారా బ్లాక్ సప్లయ్ ఆఫీసర్ మొదలుకొని డిప్యూటీ కలెక్టర్, టీచర్, సివిల్ జడ్జీ, ప్రాసిక్యూటర్ వరకూ అనేక పోస్టులు భర్తీ అయ్యాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో త్రిశంకు స్వర్గంలో పడ్డామనీ, జనం దృష్టిలో నేరగాళ్లుగా మిగులుతామనీ వారంతా గొల్లుమంటున్నారు. తమ నిర్లక్ష్యంతో, కొన్నిసార్లు కుమ్మక్కుతో యువత ఆశయాలపై చన్నీళ్లు చల్లుతున్నామని పాలకులు గుర్తించటం లేదు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం మొండిగా ప్రవర్తిస్తోంది. టీడీపీ నేతలు క్రీడా ధ్రువీకరణ పత్రాలివ్వటం, సర్కారు ఉద్యోగాలు పంచడం వింత. జాతీయస్థాయి పతక గ్రహీతలు కూడా వారిముందు బలాదూరే! కూటమి భాగస్వామిగా ఉన్న బీజేపీ కళ్లు మూసుకుంది. జార్ఖండ్‌లో ఉద్యమవీరుల పార్టీగా ప్రతిష్ఠ పొందేందుకు నానారకాల ప్రయత్నం చేసిన పక్షమే అక్రమాలెక్కడంటూ దబాయింపులకు దిగుతోంది. దగాపడిన డీఎస్సీ అభ్యర్థులు చానెళ్లలో తమ గోడు వినిపిస్తుంటే... ప్రశ్నపత్రాల లీక్ మొదలుకొని ర్యాంకుల ప్రకటన, నియామకాల వరకూ సర్వం సందేహాలకు తావిస్తుంటే టీడీపీకి 'తందాన తాన' పక్షంగా మిగిలింది. పరీక్ష నిర్వహణ వ్యవస్థలో ఉన్న వ్యక్తే ఫస్ట్ ర్యాంకర్ అని తెలిసి గుట్టుచప్పుడు కాకుండా అతగాడి పేరు డేటానుంచి మాయం చేయటం దేన్ని సూచిస్తోంది? జార్ఖండ్‌ను చూశాకైనా బుద్ధి తెచ్చుకుని తప్పు గ్రహించక పోతే కూటమి పక్షాలకు ఏపీ జనం టోకున బుద్ధి చెప్పటం ఖాయం.

# ట్రంప్ మ్యాప్‌ల సంబరం!

హార్మూజ్ జలసంధిని 'చాలా త్వరలోనే' అమెరికా భూభాగంగా మారుస్తానని గతవారం ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పుడు ఇరాన్‌పై మళ్లీ భీకర దాడులకు తెగబడొచ్చని కొందరు అనుమానించారు. తీరా మంగళవారం ఆయన చేసిందల్లా 'అమెరికా కొత్త భూభాగం' అని రాసివున్న హార్మూజ్ జలసంధి మ్యాప్‌ను విడుదల చేయటమే. దీంతో ఇరాన్ దౌత్యవేత్తలు ప్రతిదాడికి దిగారు. కాలిఫోర్నియాను ఇరాన్ భూభాగంగా చూపుతూ ఇరాన్ కాన్సులేట్ ఒక చిత్రపటాన్ని విడుదల చేసింది. వేరే దేశాల భూభాగాలు డిమాండ్ చేయటం, వాటిని అమెరికా భౌగోళిక చిత్రపటాల్లో భాగంగా చూపటం ట్రంప్‌కు కొత్తేం కాదు. రెండోసారి అధికారంలోకొచ్చిన వెంటనే గ్రీన్‌లాండ్‌పై ఆయన కన్నుపడింది. అలాగే కెనడాను అమెరికాలో విలీనం చేసుకుని 51వ రాష్ట్రంగా మారుస్తామనీ, పనామా కాల్వ ఇకపై తమదేననీ, గాజాను 'సొంతం' చేసుకుంటామనీ కూడా పలుమార్లు చెప్పారు. అందుకు సంబంధించి ఒక వీడియో రూపొందించి విడుదల చేశారు. వెనిజులా మ్యాప్‌లో అమెరికా జెండాను సూచించే రంగులు నింపారు. అలాగే ఇకపై గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా వ్యవహరించాలంటూ ఉత్తర్వులు జారీచేశారు. అట్లాంటిక్ మహాసముద్రంలోని ఈ ప్రాంతం మెక్సికోకు పశ్చిమ, దక్షిణ దిశల్లో, అమెరికాకు ఉత్తరంవైపు, క్యూబాకు ఆగ్నేయంవైపు ఉంది. పేరు మార్చినా ప్రాదేశిక జల పరిధులేమీ మారడంలేదు గనుక మెక్సికో, క్యూబాలు ఈ విషయంలో మౌనంగా ఉండిపోయాయి. ఇక పర్షియన్ గల్ఫ్ పేరును గల్ఫ్ ఆఫ్ అరేబియాగా మారుస్తామని తొలి ఏలుబడిలో 2017లో ప్రకటించారు. దాంతో అప్పటి



ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ జాగ్రఫీ చదువుకోమని ట్రంప్‌కు సలహా ఇచ్చారు. నిరుడు మే నెలలో సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ పర్యటనకెళ్లే ముందు పేరు మార్పు ఉంటుందని ప్రకటించారు. అటు తర్వాత ఎందుకో దాని జోలికి పోలేదు. ఈ 'భౌగోళిక చిత్రపట దురాక్రమణల్ని' చూసి జనం కాలక్షేపానికి నవ్వుకోవచ్చు. ట్రంప్ ప్రదర్శిస్తున్న అమాయకత్వమో, అజ్ఞానమో చూసి జాలిపడే వారూ ఉండొచ్చు. కానీ అగ్ర రాజ్యాల చరిత్ర తెలిసినవారు దాన్నంత తేలిగ్గా వదిలేయరు. ఒక విశాల పాలస్తీనా భూభాగంలోకి కొన్ని దశాబ్దాల్లో భారీయెత్తున యూదుల్ని తరలించి, అక్కడ నరమేధాలకు పాల్పడి ఇజ్రాయెల్‌ను సృష్టించి, అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదాన్ని 'రాబట్టిన' చరిత్ర ఆ దేశాలది. కనుక ఇప్పుడు ఉబుసుపోక మాట్లాడే మాటల్లో వేరే అర్థాలు ఉండొచ్చన్న అనుమానాలు రావటం సహజం. రాజకీయావతారం ఎత్తి దాదాపు పదిహేనేళ్లవుతున్నా పూర్వాశ్రమంలో నిర్వహించిన రియలెస్టేట్ వ్యాపార ప్రభావంనుంచి ట్రంప్ బయటపడలేకపోతున్నారన్నది వాస్తవం. రియలెస్టేట్ యజమాని మాదిరే ఆయన భూదాహంతో అల్లాడిపోతున్నారు. 'మళ్లీ అమెరికాను ఉన్నతంగా చేద్దాం' అనే నినాదం సారాంశం ఖనిజ సంపద పుష్కలంగా ఉండే ప్రాంతాలను అమెరికాలో విలీనం చేసుకోవటమేనన్న సందేశాన్ని ట్రంప్ పంపుతున్నారు. అందుకే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్ గ్రీన్‌లాండ్ సందర్శనకెళ్లినప్పుడు డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌ల నుంచి తీవ్ర నిరసనలు ఎదురయ్యాయి. దాంతో చేసేదిలేక ఆమె మధ్యలోనే ఆ పర్యటనను విరమించుకుని వెనక్కిపోవాల్సి వచ్చింది. జనం భావోద్వేగాలు రెచ్చగొట్టి అధికారంలోకొచ్చినవారు వాటిపైనే మనుగడ సాగించాలనుకోవటం సహజం. అలాగైతేనే వారి వైఫల్యాలు మరుగునపడతాయి మరి. ఈ బాపతు నేతలు అందరి దృష్టి తమపైనే ఉండాలన్న తపనతో వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుంటారు. ట్రంప్ దీనికి భూదాహాన్ని కూడా చేర్చారు. ఈ భౌగోళిక చిత్రపటాల్ని చూసిన 'మాగా' జనం నిజంగానే ట్రంప్ వాటిని జయించుకొస్తారన్న భ్రమల్లో ఉంటారు. ఒకపక్క అరేబియా సముద్రంలో లంగరేసిన విమానవాహక నౌక యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌లో దుర్భర పరిస్థితులున్నాయనీ, కొందరు ఆత్మహత్యా యత్నం కూడా చేశారనీ వార్తలొస్తున్నాయి. అందులో పనిచేసే రక్షణ సిబ్బందిని వెనక్కు పిలిపించాలని వారి కుటుంబాలనుంచి ఒత్తిళ్లు వస్తున్నాయి. అందుకే చవకబారు చిత్రపట వివాదాలు కట్టిపెట్టి ఇరాన్‌తో సంధికి ప్రయత్నించడం అమెరికా శ్రేయస్సుకు, రాజకీయంగా ట్రంప్‌కు మంచిది.

# తమిళ రాజకీయాల్లో సెల్యూట్ ఫీవర్

**చెన్నై :** తమిళనాడు పాలిటిక్స్‌లో పర్సనల్ టార్గెట్స్ సీజన్ నడుస్తోందిప్పుడు. సరిహద్దులు దాటిన రాజకీయ కక్ష్య.. దారి తప్పి వ్యక్తిగత విమర్శల వైపు తిరుగుతోంది. మొన్న విజయ్‌ను టార్గెట్ చేస్తూ బీజేపీ స్టేట్ చీఫ్ నైనార్ నాగేంద్రన్ చేసిన 'అయ్యా.. అమ్మ' వ్యాఖ్యల వివాదం మరువకముందే.. ఇప్పుడు విజయ్–త్రిష సెల్యూట్‌పై డీఎంకే విమర్శలు గుప్పిస్తోంది. మొత్తానికి.. తంబీల రాజకీయం మరీ వ్యక్తిగత విమర్శలవైపు వెళ్తున్నాయి.కోలీవుడ్‌లో ఆ ఇద్దరి కాంబినేషన్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. కానీ, ఈసారి సీన్ మారింది. వేదిక సినిమా థియేటర్ కాదు.. చెన్నైలోని చారిత్రాత్మక సెయింట్ జార్జ్ కోట. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తొలిసారి సీఎం హోదాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అయితే, ఈ అధికారిక వేడుకల్లో అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం ముందు వరుసలో కూర్చున్న త్రిష కృష్ణన్. పసుపు రంగు చీరలో మెరిసిపోతూ.. వీఐపీ గ్యాలరీలోని ఫ్రంట్ రోలో.. విజయ్ తల్లిదండ్రుల పక్కనే కూర్చుని ఆద్యంతం ఉల్లాసంగా.. ఉత్సాహంగా కనిపించారు త్రిష. సీఎం విజయ్ జాతీయ జెండాను ఎగురవేసిన సమయంలోనూ ఎంతో గౌరవంతో సెల్యూట్ చేశారు. అది కామన్. ఎవరైనా చేసేదే. బట్.. ఆ తర్వాత అధికారిక కార్యక్రమాలను విజయ్ పరిశీలిస్తున్న సమయంలోనూ ఆమె సెల్యూట్ చేస్తూ మొబైల్‌లో ఫొటోలు తీస్తూ కనిపించారు.ఇక పరేడ్ ముగించుకుని సీఎం విజయ్ ముందుకు సాగుతున్న తరుణంలో.. అక్కడ ఉన్న త్రిషకు సెల్యూట్ చేశారు. దానికి అంతే గౌరవంతో త్రిష కూడా సీఎం విజయ్‌కు నవ్వుతూ సెల్యూట్ చేశారు. అంతే.. ఈ ఒక్క క్లాప్ మూడు రోజులుగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో తెగ వైరల్ అవుతోంది. దళపతి ఫ్యాన్స్ ఈ మూమెంట్‌ను ట్రెండ్ చేస్తుంటే.. రాజకీయ వర్గాల్లో మాత్రం ఇది తీవ్ర దుమారానికి దారితీసింది.ఈ వ్యవహారంపై ప్రధాన ప్రతిపక్షం డీఎంకే పత్రిక మురసోలి తీవ్ర విమర్శలు గుప్పించింది. అసలు ఏ అర్హత ఉందని, ఏం హోదా ఉందని త్రిషను ముందు వరుసలో కూర్చోబెట్టారని నిలదీసింది. మురసోలి తన సంపాదకీయంలో ఈ ఘటనను ఒక సిగ్గుచేటు దృశ్యంగా అభివర్ణించింది. ఒక ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ఇలాంటి వ్యవహారం అసలేమాత్రం సముచితం కాదని మండిపడింది.నిజానికి ఈమధ్య కాలంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో త్రిష హాజరు కావడం పెద్ద చర్చనీయాంశంగా మారుతోంది. మే నెలలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమానికి కూడా ఆమె హాజరయ్యారు. ఆ వేడుక జరుగుతుండగా త్రిష తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్న వీడియో కూడా అప్పట్లో వైరల్ అయింది. విజయ్, త్రిష చాలా ఏళ్లుగా అత్యంత ఆప్తమిత్రులుగా ఉంటున్నారు. వీరిద్దరి సాన్నిహిత్యంపై తరచూ సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో ఎన్నో ఊహాగానాలు, ప్రచారాలు జరుగుతూనే ఉన్నాయి.ఇప్పుడు మురసోలి పత్రిక సైతం విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రచారాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ విమర్శల డోస్ పెంచింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ముఖ్యమంత్రి విజయ్ హోదాకు ఉండాల్సిన గౌరవం గాలిలో కలిసిపోయిందని గట్టిగా విమర్శించింది. ఎలాంటి సంకోచం లేకుండా ఓ నటిని ముందు వరుసలో కూర్చోబెట్టి.. పదేపదే పరస్పరం సెల్యూట్ చేసుకోవడం ఏంటని ప్రశ్నించింది. విజయ్‌కు ఓటు వేసిన వారే ఈ దృశ్యాన్ని జీర్ణించుకోలేకపోయి ఉంటారంటూ మురసోలి చేసిన ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు తమిళ పాలిటిక్స్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

## ఎండోమెంట్స్, ఫారెస్ట్ మినిస్టర్ కొండా సురేఖ పుట్టినరోజు వేడుకలు:

కాప్రా ఆగస్టు 19: (వార్త ప్రతినిధి)





తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పుట్టినరోజును పురస్కరించుకుని కాప్రా మండల కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రశాంత్ కార్తీ పీపుల్స్ ఫౌండేషన్ అధినేత ఆలకుంట్ల ప్రశాంత్ కార్తీ, శ్రీ సర్వాణి నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కార్తీ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న మంత్రి కొండా సురేఖ ఆయురారోగ్యాలతో, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు, పేదలకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రశాంత్ కార్తీ పీపుల్స్ ఫౌండేషన్ సభ్యులు ఉపేందర్ రెడ్డి,దుర్గాప్రసాద్, మధు గౌడ్, నరేష్ రెడ్డి, శ్రవణ్, బాల, అనిల్, మల్లీ రెడ్డి, నారాయణ, శేఖర్ తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఫొటో జర్నలిస్టులను ఘనంగా సన్మానశీ

మన మీ వార్త ఆగస్టు19:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.




గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫొటో జర్నలిస్టులను శాలువాతో సన్మానించి మెమోంటో అందించటంతో పాటుగా ప్రతీ ఫొటో జర్నలిస్టుకు 2,000/- రూపాయల నగదు పారితోషికాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, జాయింట్ సెక్రెటరీలు పొడిచెట్టి విష్ణువర్ధన్, వలిశెట్టి సుధాకర్, సంపెట సుధాకర్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీష్, ఎండి నయీంపాషా, ఫొటో గ్రాఫర్లు దాసరి శ్రీనివాస్, మంగనూరి మురళి,గొట్టె వెంకన్న, చేతి శ్రీనివాస్, కుడుతుల రమేష్, మాషూక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవు: బల్దియా కమిషనర్ వెంకన్న



మన మీ వార్త ఆగస్టు 19:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



భవన నిర్మాణ నిబంధనలను ఖచ్చితంగా పాటించినప్పుడే అనుమతులు మంజూరు చేస్తామని, అనుమతించిన నిర్మాణ ప్రణాళిక (శాంక్షన్డ్ ప్లాన్) ప్రకారమే భవనాలు నిర్మించిన వారికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు (ఓసీ) జారీ చేస్తామని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. హంటర్ రోడ్, ప్రకాశ్‌రెడ్డి పేట, నక్కలగుట్ట, జూలైవాడ, ఎక్సైజ్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, నిర్మాణాలను పరిశీలించి, భవనాల కొలతలను వేయించారు. అనుమతించిన నిర్మాణ ప్రణాళికకు అనుగుణంగానే భవనాలు నిర్మించారా లేదా అనే అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో కొత్తగా భవన నిర్మాణాలు చేపట్టే యజమానులు తప్పనిసరిగా మున్సిపల్ శాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు. అనుమతించిన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవన యజమానులు మంజూరైన ప్లాన్ ప్రకారమే నిర్మాణాలను పూర్తి చేసి, అనంతరం ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్మాణ అనుమతులు, భవన నిర్మాణ నిబంధనలు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల విషయంలో ఎలాంటి ఉల్లంఘనలకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీల్లో సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రశాంత్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ అవినాష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కాలాన్ని ఒడిసిపట్టే మన వరంగల్ ఫోటో జర్నలిస్టులు

మన మీ వార్త ఆగస్టు 19:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్ అంటే ఒక చైతన్యం, ఒక ఉద్యమ చిహ్నం, ఒక నిత్య నూతన నగరం... ఇలాంటి జిల్లాలో నేను ఉద్యోగంలో ప్రవేశించిన సహాయ పౌర సంబంధాల అధికారిగా, ములుగు డివిజనల్ పీఆర్ఓ గా, జిల్లా పౌర సంబంధాల అధికారిగా దాదాపు 14 ఏళ్ల పాటు పనిచేసాను, ఒక విధంగా చెప్పాలంటే నా స్వంత జిల్లా నల్గొండ అని కూడా మరచిపోయాననే చెప్పొచ్చు.

వరంగల్ లో పనిచేసిన సమయంలో నా వృత్తి ననుసరించి పాత్రికేయులతో సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది, పని చేసాను కూడా. ఇక్కడ నను పని చేసిన సమయంలో ఉన్న జర్నలిస్టుల్లో ప్రస్తుతం హైదరాబాద్ లోని పలు మీడియా చానళ్లు, పత్రికల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. వారందరిని చూసి నాకు సంతోషం కలుగుతుంది.

ఇక వరంగల్ లో అత్యంత ఆక్టివ్ గా ఉండే జర్నలిస్టుల్లో ఫోటో జర్నలిస్టులనే చేప్పవచ్చు. మొబైల్ ఫోన్ ల ప్రవేశంతో ఫోటో జర్నలిస్టుల ప్రభావం తగ్గినట్టు కన్పించినా, వరంగల్ ఫోటో జర్నలిస్టులు మాత్రం తమ ప్రొఫెషనలిజం తో మాత్రం ఈ ప్రయారిటినీ ఇప్పటికీ కొనసాగిస్తూనే వున్నారు. వరంగల్ కేంద్రంగా వివిధ తెలుగు, ఇంగ్లిష్ పత్రికలకు చెందిన దాదాపు పదిహేను మంది ఫోటో జర్నలిస్టులు ఆక్టివ్ గా ఉన్నారు. రిపోర్టర్ లు ఎలా ఉన్నా ఫోటోగ్రాఫర్లు మాత్రం అలర్ట్ గా ఉండాలి. ఫోటో జర్నలిజంలో క్లారిటీ కన్నా కాంటెంట్ డే ఇంపార్టెంట్. వరంగల్ ప్రెస్ ఫోటోగ్రాఫర్లలో ఒక్కొక్కరిదీ ఒక్కొక్క ప్రత్యేకత.

నేను పనిచేసిన సమయంలో ఫోటో జర్నలిస్టులుగా ప్రముఖంగా ఉన్న వారిలో, జ్యోతి దాసరి శ్రీనివాసులు, వార్తశ్యామ్, ఆంధ్ర భూమి (ప్రస్తుతం హన్స్ ) గోకారపు శ్యామ్, హిందూ మురళి, గొట్టే వెంకన్న, ఈనాడు చేతి శ్రీనివాస్, వార ప్రసాద్, జ్యోతి వీరగోని హారీష్, కె. రమేష్,

దాసరి శ్రీనివాసులు వరంగల్ లో ప్రస్తుతం ఉన్న ప్రెస్ ఫోటోగ్రాఫర్లలో అందరికన్నా సీనియర్ డ్రీనీవాసులు. ఆంధ్ర జ్యోతో ఫోటోగ్రఫర్ గా సుదీర్ఘ కాలం పనిచేసి ఆంధ్ర జ్యోతిలోనే రిటైర్ అయిన శ్రీనివాస్ దిఅత్యంత సున్నిత మనస్తత్వం. ఫోటో జర్నలిజం తప్ప మరే వ్యాపకం లేకుండా ఉండే శ్రీనివాస్ 2003 లో గోల్కొండ, 2008 లో గౌతమీ ఎక్స్ ప్రెస్ రైళ్ల దుర్ఘటనలసందర్భంగా తీసిన స్పాట్ ఫోటోలు తన కెరీర్ లోనే హైలెట్ అని చెప్పుకుంటారు. 'ఫోటో జర్నలిస్టుకు వేగం అవసరం. దీనితోపాటు మంచి పబ్లిక్ రిలేషన్స్, ఫిజికల్ ఫిట్నెస్ తోపాటు ధైర్యం, చొరవ, ఓపిక అవసరం. ఫోటో జర్నలిస్ట్ వృత్తి కత్తిమీద సాము లాంటిది' అని సీనియర్ జర్నలిస్టు శంకేశి శంకర్ రావు కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో శ్రీనివాస్ అన్నారు. ప్రస్తుత యువ ఫోటోగ్రాఫర్లకు నిత్యా స్ఫూర్తి దాసరి శ్రీనివాస్. రిటైర్ అయినా తన ఫోటోగ్రఫీ ని కొనసాగిస్తూ ఉన్నారు.

వార్త శ్యామ్ సన్నగా, తన శరీరానికి మించి బరువుగల ఫోటో కెమెరా బ్యాగ్ తో నిత్యం కనిపించే శ్యామ్, అదే, వార్త శ్యామ్ ఏ సకినాల శ్యామ్, నిజంగానే నూటికి నూరు శాతం ప్రొఫెషనల్ జర్నలిస్ట్. జీవితంలో ప్రతీ జర్నలిస్టుకు ఉండే ఈతి బాధలను ఎదురీనుతూనే తన ఫోటో జర్నలిస్ట్ వృత్తిని మాత్రం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. శ్యామ్ అంటే తెలియని నాయకుడు, ప్రజా సంఘాల వారు, చోటా మోటా లీడర్లు, అధికారులు లేరంటే అతి శయోక్తి కాదు.

భూమి, ప్రస్తుత హాన్స్,గోకారం శ్యామ్ - నిత్యం చురుకుగా, ఫోటోగ్రఫీ తప్ప మరేఇతర వ్యాపకం లేని గోకారపు శ్యామ్ కుమారపల్లి వాస్తవ్యుడు. తోటి ఫోటోగ్రాఫర్లకు చేదోడు వాదోడుగా ఉండే శ్యామ్ సౌమ్యుడు, ఎప్పుడూ సరదాగా ఉంటాడు. నిత్యం చిరునవ్వుతో అందరిని గౌరవంగా పలకరించే శ్యామ్ తన ప్రొఫెషన్ లో ఎన్నో అవార్డులు స్వీకరించారు.

హిందూ మురళి - పూర్తిగా ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ గా ఉండే మురళి అద్భుతమైన ఫోటోలు తీస్తాడు. అటు ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా ఉంటూనే పూర్తిగా మీడియా రంగాన్నేనమ్ముకోకుండా హన్మకొండ చౌరస్తాలో ఫోటో స్టూడియో నిర్వహిస్తున్నాడు. ఏ ఫోటో కావాలన్నాచిటికలో ది బెస్ట్ ఫోటోలను అందిస్తాడు. అందుకే, హైదరాబాద్, ఢిల్లీ తోపాటు అంతర్జాతీయ రిపోర్టర్లు వరంగల్ లో ఏ ప్రధాన సంఘటన జరిగినా మురళి పైనే ఆధార పడతారు.

ఈనాడు చేతి శ్రీనివాస్- చురుకుదనం, నిరంతరం అప్రమత్తత, వార్తాఅంశాన్ని పట్టే స్పుర దృష్టి... ఫోటోగ్రాఫర్ కుండాల్సిన ప్రధాన లక్షణాలు. ఇవ్వన్నీ కలబోసిన నిజమైన ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ చేతి శ్రీనివాస్. నేను వరంగల్ డీపీఆర్ఓ గా ఉన్న సమయంలో నిర్వహించిన మేడారం జాతర ఫోటో కాంపిటీషన్ లలో ప్రతీ సారి కచ్చితంగా ఒక ప్రయిజ్ ను గెలిచే వారిలో తప్పకుండా చేతి శ్రీనివాస్ ఉండేవాడు. కేవలం వరంగల్ లోనే కాకుండా హైదరాబాద్, విజయనగరం, మచిలీపట్టణం లలోనూ పనిచేసి అక్కడి వార్తా చిత్రాలను ప్రపంచానికి అందించాడు.

జ్యోతి హరీష్ ఆంధ్ర జ్యోతి ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్న వీరగోని హరీష్ ప్రొఫెషనలిజానికి మరోపేరుగా చెప్పవచ్చు. తన చురుకైన చూపులతో నిత్యం వార్తాఅంశాలను పరిశీలిస్తాడు. గ్రామీణ జీవనశైలి, ప్రకృతి లోని అందాలను ఎంతో అందంగా తన కెమెరాలో బంధిస్తాడు. వరంగల్ లోని చారిత్రిక ప్రదేశాల చిత్రాలు అద్భుతంగా తీసాడు. నేను రాసిన వరంగల్ లో అసఫ్ జాహి నిర్మాణాలకు సంబంచిన ఫోటోలు కావాలని నేను అడగగా వెంటనే పంపించాడు. డ్రోన్ కెమరాతో వరంగల్ కొత్త కలెక్టరేట్ భవనం, వరంగల్ లోని నిజామ్ నిర్మాణ భవనాల ఫోటోలను అద్భుతంగా తన కెమెరా ద్వారా బంధించాడు.

గొట్టే వెంకన్న చూడడానికి కామ్ గా ఉండే వెంకన్న ప్రొఫషనలిజం లో అత్యంత ఫాస్ట్ గా ఉంటాడు. ఏ అసైన్మెంట్ ఇచ్చినా భుజానికి సంచి అదే, కెమెరా బ్యాగ్ వేసుకొని వెళ్లి నిశ్శబ్దంగా ఆ పని పూర్తి చేసుకొని రావడమే ఆయన లక్ష్యం గా పనిచేస్తాడు.

వరప్రసాద్ సాక్షి ఫోటోగ్రాఫర్ గా జిల్లా వాస్తవ్యులు పరిచితులైన వరప్రసాద్ మంచి ప్రతిభ నైపుణ్యాలు కలిగిన జర్నలిస్ట్. వరంగల్ కోటకు చెందిన ప్రసాద్ తన వృత్తి మినహా మరే వ్యాపకం లేని నికార్సైన ప్రెస్ ఫోటోగ్రాఫర్.

సంపెట వెంకటేశ్వర్లు ఫోటో జర్నలిస్టుగా దాదాపు ( 25 ) సిల్వర్ జూబ్లీ అనుభవం ఉన్నప్పటికి నిత్య విద్యార్థిగానే కనిపిస్తాడు. ఏప్పుడు చిరు నవ్వుతో కనిపించే వెంకటేశ్వర్లు అందరి మాదిరిగానే మానుకోట సంఘటనలో గాయపడ్డప్పటికి ఆయన తీసిన ఫోటోకు అవార్డు కూడా లభించింది.

సంపెట సుధాకర్ ప్రస్తుతం వరంగల్ ఆంధ్ర జ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్న సంపెట సుధాకర్ మంచి ప్రొఫెషనలిజం కలిగిన ప్రెస్ ఫోటోగ్రాఫర్. పెద్దగా అవార్డులకోసమని కాకుండా బెస్ట్ వార్తాఅంశానికి గాను తానూ తీసిన ఫోటోలకు అవార్డులు తనకు తెలియకుండానే దక్కాయి.

కె. రమేష్ వరంగల్ లోకి ప్రస్తుత పేస్ ఫోటోగ్రాఫర్లలో జూనియర్ గానే ఉన్నప్పటికి వాటా పరమై ఫోటోలు తీయడంలో సీనియర్ గానే ఉంటాడు. 2010 లో ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా రంగ ప్రవేశం చేసిన రమేష్ ప్రధానంగా తీసిన తెలంగాణా ఉద్యమ ఫోటోలు తన కెరీర్ లో గొప్పవి.

డీ.పి.ఆర్.ఓ కార్యాలయ ఫోటో గ్రాఫర్లు పేరుకు ప్రభుత్వ ఉద్యోగులైనా ప్రెస్ ఫోటోగ్రాఫర్ల కు తీసిపోని వార్తా ఫోటోలను తీయడంలో వరంగల్ డీపీఆర్ఓ కార్యాలయం ఫోటో గ్రాఫర్లు ముందువరసలో ఉన్నారు. తాడూరి సుధాకర్, విదుమౌళి, విష్ణు మోహన్ లు జిల్లాలో జరిగే అన్ని అధికారిక కార్యక్రామాల ఫోటోలు తీయడంలో సిద్ద హస్తులు. కలెక్టర్, మంత్రులతో నిరంతరం ఒక సమయం లేకుండా ఎప్పుడంటే అప్పుడు సిద్దంగా ఉండడం ద్వారా డీపీఆర్ఓ కార్యాలయ ప్రతిష్టలు ఇనుమడించడంలో వీరి పాత్ర ఎంతగానో ఉంది. వై. సంపత్, జగన్ లు కూడా పనిచేసినా వారు పదోన్నతిపై ఇతర జిల్లాలకు వెళ్లారు. ఇక, ఆఫీస్ లోని ఆల్ రౌండర్ దేవి ప్రసాద్ కూడా మంచి టైమింగ్ తో ఫోటోలు తీస్తాడు.

వరంగల్ లో మరికొందరు కూడా మంచి నిబద్దత కలిగిన ప్రెస్ ఫోటోగ్రాఫర్లున్నారు. కొందరి పేర్లు జ్ఞాపకం రావడంలేదు. వీరందరిలో ఒక ప్రత్యేకత ఏమంటే, ప్రతి ఒక్కరు తమ తోటి ప్రెస్ ఫోటోగ్రాఫర్లను నిరంతరం గమనిస్తూనే, వినూత్న ఫోటోలకు వేర్వేరుగా ప్రయత్నిస్తూ ఉంటారు. గతంలో వరంగల్ లో పనిచేసి వెళ్లిన బషీర్, సంపత్ లు కూడా విశేష సేవలందించారు. వీరందరి మధ్య అంతర్గతంగా ప్రొఫెషనల్ పోటీ తత్వం ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే, వరంగల్ ప్రెస్ రిపోర్టర్లకు మంచి పేరు వచ్చాయంటే అందుకు, వారి వెనుకనే ఉన్న ప్రెస్ ఫోటోగ్రాఫర్లే కారణం. అందరికి ప్రపంచ ఫోటోగ్రఫీ శుభాకాంక్షలు

కన్నెకంటి వెంకట రమణ, పూర్వ డీపీఆర్ఓ, వరంగల్ జె.డి, సమాచార శాఖ

# పంచాయతీరాజ్‌లో కొత్త బాధ్యతలు... ఎ భాస్కర్‌కు కీలక పోస్టింగ్

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు
- అభివృద్ధి పనుల్లో వేగం...నాణ్యతకు పెద్దపీట వేస్తానన్న నూతన డివైఈఈ

వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 మీ వార్త



వనపర్తి పంచాయతీరాజ్ సబ్‌డివిజన్‌కు కొత్త డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా (డివైఈఈ ) ఎ. భాస్కర్ నియమితులయ్యారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల నుంచి నియామక ఉత్తర్వులు అందడంతో ఆయన త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో వనపర్తి పంచాయతీరాజ్ పరిధిలో అభివృద్ధి పనుల పర్యవేక్షణకు సంబంధించి కొత్త అధికారిక అధ్యాయం ప్రారంభం కానుంది.ఆయన,ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు...తన నియామకానికి ప్రత్యేకంగా సిఫారసు చేసి అవకాశం కల్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ఎ. భాస్కర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్ని వందకు వంద శాతం నిలబెట్టుకుంటానని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధి పనులకు వేగం,వనపర్తి నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు వాటిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని భాస్కర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, మౌలిక వసతులు, ఇతర పంచాయతీరాజ్ అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడేలా పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.పనుల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టి,ప్రభుత్వ నిధులు ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నందున ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ప్రజా సేవే లక్ష్యంగా...ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మార్గదర్శకత్వంలో నియోజకవర్గ ప్రగతికి, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తానని ఎ. భాస్కర్ వెల్లడించారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పంచాయతీరాజ్ శాఖకు మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.భాస్కర్ నియామకంతో వనపర్తి పంచాయతీరాజ్ సబ్‌డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ మరింత పటిష్టం కానుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది....

## అన్ని ఆధారాల ప్రకారమే మేము రిజిస్టర్ చేశామని కావాలనే మా భూమిని తీసుకునేందు కు రెవెన్యూ అధికారులపై ఆరోపణలు చేస్తున్నారని భూభారతి రిజిస్ట్రేషన్ ప్రకారం రిజిస్టర్ రెవిన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ చేశారని కాసుల మహాలక్ష్మి తెలిపారు.

తూప్రాన్/ మనోహరాబాద్,ఆగస్టు 19 : మన మీ వార్త ప్రతినిధి.




మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామానికి చెందిన వర్గంటి దశరథ తన వాటకు వచ్చే 7.01 ఎకరాల భూమిని తమకు ~~~ చేసి విక్రయించాడని కాసుల మహాలక్ష్మి అనే మహిళా ఆరోపించింది. ఈ విషయం తెలుసుకున్న వర్గంటి దశరథ అన్నదమ్ముల వారసులు ఆ భూమిని ఏదో సాకుతో లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. ఎలాంటి దొంగ రిజిస్ట్రేషన్ జరగలేదని మా దగ్గర అన్ని రకాల భూమికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని ఆమె బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో తెలిపారు.

## కుషాయిగూడ, రాధికా ఎక్స్ రోడ్స్ వద్ద రెండు ఫ్లైఓవర్లు నిర్మించాలని

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 19 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కుషాయిగూడ ఎక్స్ రోడ్స్, రాధికా ఎక్స్ రోడ్స్ వద్ద రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు రెండు ఫ్లైఓవర్లను నిర్మించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు.కుషాయిగూడ, రాధికా ఎక్స్ రోడ్స్ ప్రాంతాలు ఈసీఐఎల్, కీసర, నాగారం తదితర ప్రాంతాలకు ప్రధాన అనుసంధాన కేంద్రాలుగా ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వేగంగా జరుగుతున్న పట్టణీకరణ, పెరుగుతున్న నివాస ప్రాంతాలు, భారీగా పెరిగిన వాహనాల రాకపోకల కారణంగా ఈ రెండు ప్రధాన కూడళ్ల వద్ద ప్రతిరోజూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా రద్దీ



సమయాల్లో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనివల్ల సమయం, ఇంధనం వృథా కావడంతో పాటు వాయు, శబ్ద కాలుష్యం పెరుగుతోందని పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ రద్దీ కారణంగా ప్రమాదాల అవకాశాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో కుషాయిగూడ ఎక్స్ రోడ్స్ వద్ద ఒక ఫ్లైఓవర్, రాధికా ఎక్స్ రోడ్స్ వద్ద మరో ఫ్లైఓవర్ నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టి, ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు, నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు.ఈ రెండు ఫ్లైఓవర్లు నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సాఫీగా సాగడంతో పాటు ప్రమాదాలు తగ్గుతాయని, కీసర, నాగారం, కుషాయిగూడ, ఈసీఐఎల్ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల దీర్ఘకాలిక రవాణా సమస్యకు పరిష్కారం చూపే ఈ రెండు కీలక ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, త్వరితగతిన మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ భగాయత్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది..!





**---రూ.3.50 కోట్లతో మల్టీ స్పోర్ట్స్ అరేనా ఏర్పాటు**

**---త్వరలోనే రూ.35 కోట్లతో ఫుట్ పాత్ ల నిర్మాణం**

**----ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, ఆగస్టు 19 ( మన మీ వార్త):**

ఉప్పల్ భగాయత్ లో సమగ్ర అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి ప్రత్యేక ఫోకస్ పెట్టి కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తున్నారని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో భగాయత్ కు కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తూ అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు.

---ఉప్పల్ భగాయత్ లో నిర్మాణం చేస్తున్న మల్టీ స్పోర్ట్స్ అరేనా ను బుధవారం పరమేశ్వర్ రెడ్డి, కాలనీవాసులు, హెచ్ ఎం డీ ఏ, మున్సిపల్



ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

**----సకల సౌకర్యాలతో క్రీడా ప్రాంగణం**

మల్టీ స్పోర్ట్స్ అరేనాలో బేబీ పూల్, స్విమ్మింగ్ పూల్, ట్రిపుల్ జంప్, ఎయిర్ రైఫిల్ మరియు ఎయిర్ పిస్టల్ సౌకర్యాలతో నిర్మాణం చేరనున్నట్లుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.బహుళ క్రీడా సముదాయం (మల్టీ స్పోర్ట్స్ అరేనా) నిర్మాణంతో ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు రానుందన్నారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లుగా తెలిపారు.

**----నిధులు తెచ్చే బాధ్యత నాది: పరమేశ్వర్ రెడ్డి**

భగాయత్ లో ఇప్పటికే రూ.వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.త్వరలోనే రూ. 35 కోట్లతో భగాయత్ లో ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టనున్నట్టుగా చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు తుది దశలో ఉన్నట్టుగా చెప్పారు.కార్యక్రమంలో వక్కంటి శ్రీనివాస్ రావు, వైక్ ప్రెసిడెంట్ ,బిజ్జుల రవీందర్ రెడ్డి ,వంశీ చంద్ర రెడ్డి, ఈగ సంతోష్,పూజల ప్రభాకర్,విశ్వనాథ్,శివ ప్రసాద్ రావు, ,సూర్యగోపాల్,చారి,తుమల దేవి రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,రఫిక్,సల్లా ప్రభాకర్ రెడ్డి,సుంకు శేకర్ రెడ్డి,మంద మురళీకృష్ణ రెడ్డి,మూర్తి,మనోహర్ రెడ్డి.మహేష్,మురళి,రాఘవేంద్ర రెడ్డి,మల్లికార్జున్,సందీప్,యాదవల్లి రాజు,విప్లవ్ రెడ్డి,కిషన్ ముత్యంగారి రవి,శ్రీధర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,బంగ్ల శ్రీనివాస్ రెడ్డి,శ్రీహరి,సంగమేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో ఆర్వోబీ.. మాధవనగర్ వద్ద నరకప్రాయంగా ప్రయాణం

**మన మీ వార్త, ఆగష్టు 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

నగర శివారులోని మాధవనగర్? వద్ద ఆర్వోబీ పనులు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. 2023లో ప్రారంభమైన వంతెన పనులు రెండేళ్లలో పూర్తి కావాల్సి ఉండగా ఇప్పటికీ సగం కూడా కాలేదు.

**మాధవనగర్ 2023లో ప్రారంభం..**

నిజామాబాద్ –హైదరాబాద్, ఇతర జిల్లాలకు వెళ్లేందుకు మాధవనగర్ రైల్వే గేట్ వద్ద 2023లో ఆర్వోబీ పనులు ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే ప్రారంభించిన కొత్తలో వేగంగా జరిగిన పనులు ప్రస్తుతం పూర్తిగా మందగించాయి. నిర్మాణంలో భాగంగా రైల్వేగేట్?కు ఇరువైపులా భారీ పిల్లర్లు,వాటి అనుసంధాన ప్రక్రియ జరుగుతోంది. పిల్లర్ల పైన దిమ్మెలు అమర్చినప్పటికీ ఇంకా చాలా పనులు పెండింగ్ లో ఉన్నాయి.

మాధవనగర్ ఆర్ఓబి రూ.93.12కోట్లతో ..

ఈ పనుల అంచనా వ్యయాన్ని రూ.93.12కోట్లుగా నిర్ణయించారు. అయితే కేంద్ర ప్రభుత్వం తమ వాటగా రూ. 30.05కోట్లు ఇవ్వాల్సి ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ63.07కోట్లు ఇవ్వాల్సి ఉంది. అలాగే ఆర్వోబీ నిర్మాణాన్ని సైతం రెండేళ్లలో పూర్తిచేయాలని కాంట్రాక్టర్?కు షరతులు విధించినప్పటికీ నిధుల విడుదలలో జాప్యం కారణంగా పనులు నత్తకు నడక నేర్పేలా సాగుతున్నాయి. జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్?, ఇతర ప్రధాన నగరాలకు వెళ్లేందుకు మాధవనగర్? రహదారి ప్రధానమైంది. నిత్యం వేలసంఖ్యలో వాహనాలు ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రైల్వేగేట్? కారణంగా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ట్రాఫిక్?లో చిక్కుకుంటున్నాయి. ఎన్నోసార్లు హైదరాబాద్?కు అత్యవసర స్థితిలో వెళ్లాల్సిన అంబులెన్స్?లు ఈ రైల్వేగేట్? ట్రాఫిక్?లో చిక్కుకుపోయాయి. దీంతో ఈ ప్రాంతంలో రైల్వే ఓవర్?బ్రిడ్జి కట్టాలని నిర్ణయించారు. అయితే పనులు సాగకపోవడం, రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



**మాధవనగర్ ఆర్ఓబి రాష్ట్ర ప్రభుత్వం కారణంగానే..**

ఈ ఆర్వోబీపై అనేకసార్లు ఎంపీ అర్వింద్? మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఇవ్వాల్సిన వాట రూ.30కోట్లకు పైగా ఎప్పుడో ఇచ్చేశామని.. కేవలం రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం వల్లే ఆర్వోబీకి ఈ పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. బీఆర్?ఎస్? హయంలో ప్రారంభమైన ఈ నిర్మాణం.. కాంగ్రెస్? సర్కారు హయాంలోనూ నిర్లక్ష్యానికి గురువుతోందని ఆయన విమర్శించారు.

**మాధవనగర్ ఆర్ఓబి వర్షాకాలంలో ప్రయాణం..నరకం..**

రైల్వేగేట్ వద్ద ఇరువైపులా అప్రోచ్ రోడ్లపై కాంట్రాక్టర్ పూర్తి నిర్లక్ష్యాన్ని వహిస్తున్నాడని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండువైపులా రోడ్లపై భారీ గుంతలు ఏర్పడడంతో ఆరకిలోమీటర్ కూడా ఉండని ఈ రహదారిపై ప్రయాణించాలంటేనే భయపడాల్సి వస్తోందని వారంటున్నారు. ముఖ్యంగా రాత్రివేళ్లలో ఈ మార్గంలో రావాలంటేనే జంకుతున్నారు. గుంతలమయమైన ఆ రోడ్డు నుండి కిందామీద పడి రైల్వే గేటు వద్దకు వచ్చేసరికి లెక్కలేనన్నిసార్లు గేటు పడుతుందని, అక్కడ తమ సమయం అంతా హరించుకుపోతుందని ప్రజలు వాపోతున్నారు. వెంటనే అప్రోచ్? రోడ్లను బాగు చేయించి.. ఆర్వోబీని పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

**మాధవనగర్ ఆర్ఓబి ఇటీవల నిధుల విడుదల..**

ప్రభుత్వ సలహదారు సుదర్శన్? రెడ్డి ఇటీవల కలెక్టరేట్?లో ఆర్వోబీపై సమీక్ష నిర్వహించారు. నిధులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్? నిర్లక్ష్యం చేస్తున్నాడనే సమాచారం తెలుసుకున్న ఆయన యుద్ధప్రాతిపదికన రూ. 3.15కోట్ల నిధులు విడుదల చేయించారు. ఆర్వోబీ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, బ్లాక్? లిస్ట్?లో పెడతామని ఆయన కాంట్రాక్టర్?ను హెచ్చరించారు. రెండేళ్ల కాలవ్యవధిలో పూర్తికావాల్సిన ఆర్వోబీ నాలుగేళ్లయినా పూర్తికాకపోవడంతో నగరవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

## కోదండ రామాలయంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణం

**-- స్వామివారి కల్యాణాన్ని తిలకించిన హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి**





**హబ్సిగూడ, ఆగస్టు 19 ( మన మీ వార్త):** హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ –8లోని శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపంలో శ్రీ వేంకటేశ్వర మహా మంత్ర పీఠం ఆధ్వర్యంలో 108వ శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. కోదండ రామాలయం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కన్నుల పండువగా సాగిన ఈ శ్రీనివాస కళ్యాణ వేడుకలో మాజీ ఫ్లోర్ లీడర్ కంది ఆగిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, రొండ్ల దామోదర్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళీకృష్ణ ముదిరాజ్, కిషన్ నాయక్, మాలు నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రనగర్‌లో లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**--- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ చొరవతో**

**రామంతపూర్, ఆగస్టు 19 ( మన మీ వార్త):**



రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్‌లో ఎన్నో ఏళ్లుగా ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న లో-వోల్టేజ్ విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఇంద్రనగర్‌లో పర్యటించిన మహమ్మద్ రఫీక్‌కు స్థానిక ప్రజలు లో–వోల్టేజ్ సమస్యపై ఫిర్యాదు



చేశారు. వెంటనే ఆయన ఈ విషయాన్ని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో నిరంతరం మాట్లాడి, సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేశారు. దీంతో ఇంద్రనగర్‌లో విద్యుత్ సరఫరా మెరుగుపడి, లో–వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని మహమ్మద్ రఫీక్ తెలిపారు. ప్రజా సమస్యలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా, వాటిని గుర్తించి పరిష్కారం చూపడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యను తన సమస్యగా భావించి, పరిష్కారం లభించే వరకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూస సత్తయ్య, చుక్క సత్యనారాయణ, ఆదినారాయణ గౌడ్, గంగపుత్ర భాస్కర్, అంకాల సందీప్, ఎం.డి. షకీల్, పూస బాలరాజ్, పూస మల్లికార్జున్, గంగపుత్ర అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకుడు స్వామి, ఎన్ఎస్‌యూఐ నాయకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## శారదానగర్‌లో రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**రామంతాపూర్, ఆగస్టు 19 ( మన మీ వార్త):** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని శారదానగర్ ఏడీఆర్ఎం గల్లీలో నెలకొన్న రోడ్డు సమస్య కు శాశ్వత పరిష్కారం చూపాలని జోనల్ కమిషనర్ రాధికా గుప్తా ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. శారదానగర్ ఏడీఆర్ఎం గల్లీలో ఇటీవల కొత్తగా బీటీ రోడ్డు నిర్మించి సుమారు ఆరు నెలలు పూర్తయినప్పటికీ, రోడ్డు మధ్యలో ఉన్న మ్యాన్‌హోల్స్ రోడ్డు స్థాయికి సమానంగా లేకపోవడంతో సమస్య తలెత్తిందని ఎమ్మెల్యే తెలిపారు. మ్యాన్‌హోల్స్ చుట్టూ రోడ్డు కుంగిపోవడంతో గుంతలు ఏర్పడి, వాహనదారులకు ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు.ప్రత్యేకంగా రాత్రి వేళల్లో మ్యాన్‌హోల్స్ స్పష్టంగా కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొందని తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన కొద్ది కాలానికే ఇలాంటి సమస్యలు ఏర్పడటం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమస్యపై జోనల్ కమిషనర్ రాధికా గుప్తాతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చించారు. మ్యాన్‌హోల్స్‌ను రోడ్డు స్థాయికి సమానంగా ఏర్పాటు చేయడంతో పాటు, గుంతలను పూడ్చి రోడ్డు పూర్తిస్థాయిలో సరిచేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై జోనల్ కమిషనర్ రాధికా గుప్తా సానుకూలంగా స్పందించారు. సమస్యను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంథం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ తిరుపతి కుటుంబాన్ని ఆదుకుంటాం: సీపీ సాయిచైతన్య



**మన మీ వార్త, ఆగష్టు 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

ఆకస్మికంగా మృతిచెందిన రెంజల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ తలారి తిరుపతి కుటుంబానికి అండగా ఉంటామని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. బుధవారం కానిస్టేబుల్ అంత్యక్రియల్లో ఆయన పాల్గొన్నారు.

**హెడ్ కాన్స్టేబుల్ ఏసీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ..**

రెంజల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తలారి తిరుపతి విధుల్లో భాగంగా ఆర్మూర్ ఏసీపీ కార్యాలయంలో ఉన్నాడు. అయితే ఆయనకు మంగళవారం ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. బుధవారం ఆయన అంత్యక్రియలు ఆర్మూర్ లో నిర్వహించగా సీపీ సాయిచైతన్య హాజరయ్యారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. విషాద సమయంలో కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తలారి తిరుపతి మృతి పోలీస్ శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్ హెచ్‌వో సత్యనారాయణ, బోధన్ రూరల్ సీఐ విజయబాబు, రెంజల్ ఎస్సై గంగాధర్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకిల్ పాషా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు, నాలా సమస్యల పరిష్కారానికి వినతి

- మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబుకు విన్నవించిన భక్తబాయి, వెంకటేశ్వర నగర్ కాలనీవాసులు

జవహర్‌నగర్ ఆగస్టు 19: (వార్త ప్రతినిధి)



జవహర్‌నగర్ చంద్రపురి కాలనీ డివిజన్ పరిధిలోని భక్తబాయి కాలనీ, వెంకటేశ్వర నగర్ కాలనీలలో ప్రాథమిక సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో పాతబడిపోయిన విద్యుత్ స్తంభాలు విరిగిపోయే స్థితిలో ఉన్నాయని, మరికొన్ని చోట్ల అసలు స్తంభాలే లేకపోవడంతో వీధిలైట్లు అమర్చే అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. దీనివల్ల రాత్రివేళల్లో చీకట్లు అలుముకుని మహిళలు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, సరియైన నాలా వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే నిలిచి దోమలు ప్రబలుతున్నాయని, ఫలితంగా రోగాలు వ్యాపిస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. కనెక్టివిటీ రోడ్లు దెబ్బతినడం వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్సులు, పిల్లల స్కూల్ వాహనాలు కాలనీలోకి రావడానికి రాకపోకల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీవాసుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన పానుగంటి బాబు, తక్షణమే సంబంధిత విద్యుత్, మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. కొత్త విద్యుత్ స్తంభాలు, వీధిలైట్ల ఏర్పాటుతో పాటు నాలా, రోడ్డు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణం

-- స్వామివారి కళ్యాణాన్ని తిలకించిన హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



హబ్సిగూడ, ఆగస్టు 19 ( మన మీ వార్త):

హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ –8లోని శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపంలో శ్రీ వేంకటేశ్వర మహా మంత్ర పీఠం ఆధ్వర్యంలో 108వ శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. కోదండ రామాలయం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కన్నుల పండువగా సాగిన ఈ శ్రీనివాస కళ్యాణ వేడుకలో మాజీ ఫ్లోర్ లీడర్ కంది ఆగిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, రొండ్ల దామోదర్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళీకృష్ణ ముదిరాజ్, కిషన్ నాయక్, మాలు నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేట-1 ఇంక్లైన్ గనిలో డీడీఎంఎస్ తనిఖీ



కాసిపేట, ఆగస్టు 19:(మన మీ వార్త మండల ప్రతినిధి)

కాసిపేట-1 ఇంక్లైన్ గనిని డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) కమల్ చౌదరి బుధవారం సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా గని రికార్డులను పరిశీలించడంతో పాటు పని ప్రదేశాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.డీడీఎంఎస్ కమల్ చౌదరికి గని మేనేజర్ సతీష్, అధికారులు స్వాగతం పలికి శాలువా, పూలబొకేతో సత్కరించారు. అనంతరం గనిలోని వివిధ పని ప్రదేశాలను పరిశీలించి భద్రతా చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా కమల్ చౌదరి మాట్లాడుతూ గనుల్లో ప్రమాదాలు సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్మికులు, అధికారులు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో గని మేనేజర్ సతీష్, ఏరియా ఇంజనీర్ భగవత్ ఝా, గ్రూప్ ఇంజనీర్ మాధవ్, రక్షణాధికారి సురేష్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, ఇంజనీర్లు శ్రీనివాస్, రామకృష్ణ, అండర్ మేనేజర్ దీపక్, సర్వేయర్ రవీందర్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి ఎంపిక ప్రక్రియ

**గోదావరిఖని :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గోదావరిఖనిలో ఈ రోజు మొదటి సంవత్సరానికి గాను ఎన్సిసి (ఔఅఅ )ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. మొత్తం 23 ఖాళీలకు గాను 45 మంది విద్యార్థులు పోటీ పడగ 11 మంది అమ్మాయిలు మరియు 12 మంది అబ్బాయిలు ఎంపిక అయ్యారు. ఎంపిక ప్రక్రియను కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ భూక్యా తిరుపతి మరియు 9 తెలంగాణ బెటాలియన్ సుబేదార్ రమేష్ థాపా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జై కిషన్ ఓఝా మాట్లాడుతూ ఎన్సిసి లో చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్సిసి వల్ల క్రమశిక్షణ మరియు సమయపాలన అలవడుతుందని తెలిపారు.

# నెలాఖరులోగా మండల కాంగ్రెస్ కమిటీల నియామకం: పీసీసీ చీఫ్

మన మీ వార్త న్యూస్, ఆగస్టు 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

మండల కాంగ్రెస్ కమిటీస్ జిల్లాలో నెలాఖరులోగా మండల కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు నగరంలోని దుబ్బలో ఉన్న ఎంకే గార్డెన్స్ లో ఉమ్మడి జిల్లా పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.

**మండల కాంగ్రెస్ కమిటీస్ నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యం**

ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...గత పీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా పార్టీకి చెందిన అనేక మంది నాయకులు, కార్యకర్తలకు వివిధ స్థాయిల్లో ప్రాతినిధ్యం కల్పించినట్లు తెలిపారు. ఓటరు జాబితాల సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఆర్మూర్ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు అధికంగా జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, బూత్‌స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

**మండల కాంగ్రెస్ కమిటీస్ డీసీసీ అధ్యక్షుడు చొరవ చూపాలి**

2002 ఆధారిత పత్రాల పరిశీలనతో పాటు ఓటరు జాబితాల వివరాల విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. సవరణ ప్రక్రియ సజావుగా జరగని ప్రాంతాలపై డీసీసీ అధ్యక్షులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మండల కాంగ్రెస్ కమిటీల నియామక ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.

**మండల్ కాంగ్రెస్ కమిటీస్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త బాధ్యత అని బొమ్మ




మహేష్? కుమార్? గౌడ్? అన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ శెట్కర్, మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, మల్లికార్జున్, కార్పొరేషన్ ఛైర్మన్లు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఆకుల లలిత, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆరోగ్యం , ఉపాధి కల్పన లక్ష్యమే “అమీటీ” నినాదం

గూడూరు ఆగస్టు19 ( మీవార్త ప్రతినిధి మల్లేష్ ) :

ఆరోగ్యం ఆదాయం ఆనందం పొందుతూ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా డైరక్ట్ సెల్లింగ్ లో అనేక ప్రోడక్టులు ఉత్పత్తి చేస్తూ అమీటి ఇండియా ముందుకు రావడం సంతోషకరమని గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునితకొమ్మాలు అన్నారు. మహుబాద్ జిల్లా గూడూరు నందు పోలీస్ స్టేషన్ రోడ్ నందు అమిటీఇండియా బ్రాంచ్ ఆఫిసును బుధవారం సర్పంచ్ సునితకొమ్మాలు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డబ్బు సంపాదించడంలో మానవుడు హడపుడి జీవితాన్ని గడుపుతున్న మానవుడు తన ఆరోగ్యాన్ని కాపాడుకొవడంలో నిర్లక్ష్యం వల్ల అనేక రకాల జబ్బులతో జీవన పోరాటాం చేస్తున్నాడన్నారు. ఆరోగ్యంగా ఉంటే ఎంత డబ్బునైనా సంపాదించుకోవచ్చునన్నారు. అమీటీ ఇండియా ద్వారా ఆరోగ్యం కాపాడుకుంటూ ఆదాయం సంపాదించుకుంటూ ఆనందం పొందడం అనే ప్రణాళికతో ప్రజలలోకి రావడం అభినందనీయమన్నారు. సమాజ హితం కోసం, కాలుష్య రహిత వాతావరణం అందించడం కోసం రూపోందించిన ఎలక్ట్రికల్ స్కూటిలు, సోలార్ ,హైడ్రోజన్ వాటర్ ఫిల్టర్ వంటిపై క్యాష్ ఆఫర్ ఇవ్వడం అద్భుతమైన అవకాశమన్నారు. అమీటీ ఇండియా సినియర్స్ విష్ణువర్ధన్ ,దాట్లశ్రీధర్ మాట్లాడుతూ బయో మాగ్నెటిక్ పరుపు బయో థెరఫీ ద్వారా ఎన్నో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చునని, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని





వైద్యులు చెబుతున్నారు. బయో థెరఫీ ద్వారా మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గుండె పనితీరు మెరుగుపరుచుతుంది. నరాల బలహీనత, కీళ్ళ నొప్పులు, మెడ నరాల గుంజడం, నడుం నొప్పి, కండరాల బలహీనత, అరికాళ్ళ మంటలు మండడం, కళ్ళు చేతులు తిమ్మిర్లు రావడం, అధిక బరువు తగ్గడానికి, గుండె పోటు రాకుండా ఉపయోగపడుతుంది. ఇలా ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులన్న నివారించడానికి బయో మాగ్నెటిక్ పరుపు ప్రతి ఒక్కరు వాడాలన్నారు. అమీటీ ద్వారా డైరక్ట్ గా నాణ్యత గల బయో మాగ్నెటిక్ పరుపు ను అతి తక్కువ ధరలో పొందవచ్చు. అంతేగాక సమాజ హితం కోసం, కాలుష్య రహిత వాతావరణం అందించడం కోసం రూపోందించిన ఎలక్ట్రికల్ స్కూటిని కొనుగోలు చేసిన వారికి బుకింగ్ అమౌంట్ తో ఉచితంగా అందజేయబడుతుంది. సోలార్,గాని వాటర్ ఐయోనైజర్లు కొనుగోలు చేసిన పొందవచ్చు. లేదా నేరుగా బయో మాగ్నెటిక్ పరుపు కొనుగోలు చేసిన అట్టి అమౌంట్, ఎలక్ట్రికల్ స్కూటీ గాని సోలార్ గాని వాటర్ ఐయోనైజర్లు గాని కొనుగోలు చేసిన క్యాష్ బ్యాక్ ఆఫర్ వర్తిస్తుందన్నారు. అమిటి ఇండియా మార్కెటింగ్ ఇంఛార్జిలను 9441735522 సంప్రదించవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో గూడూరు సర్పంచ్ వాంకుడొత్ సునిత-కొమ్మాలు నాయక్ , ఉపసర్పంచ్ చంటి స్వామి , బీఆర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నాయకులు నూకల సురేందర్ ,కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భీరం శ్రీపాల్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు ఎండీ రసూల్ ,రాసమల్ల యాకయ్య ,ఎలగందుల శ్రీనివాస్ , బిఆర్ ఎస్ నాయకులు వల్లెపు శ్రీనివాస్ , సంపంగి రాములు ,బోడసూరయ్య ,పెరాల సురెందర్ ,వాంకుడోత్ శ్రీనివాస్ ,ఐలయ్య ,మైదంబాబు ,చిర్రబోయిన కుమార్ ,రంజిత్ ,సునిల్ ,ఎమ్మార్పీఎస్ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ ఏల్లయ్య , అమీటి ఇండియా సీనియర్స్ విష్ణువర్ధన్ ,దాట్ల శ్రీధర్ దర్గయ్య ,మల్లేష్ బోడ ఏల్లయ్య ,ఏదునూరి వెంకన్న, గొడిశాలసారయ్య ,జక్కోజు రాజేశ్వర్ ,భవాని స్టూడియో శ్రీధర్ , కరీంపాష , రిటైర్డ్ ఉద్యోగి బుచ్చిరాములు ముంజాల సంజీవగౌడ్ , నిరంజన్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రెస్‌గ్రూపులో కుల దూషణ ఆరోపణలు.. రేవల్లి పోలీసులకు ఫిర్యాదు!

- ఎస్సి /ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుపై ఉత్కంఠ
- సోషల్ మీడియా ద్వారా వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణలు.. డీఎస్పీ అనుమతి కోసం పోలీసుల ప్రక్రియ
- కులాన్ని దూషించడం మా ఆత్మగౌరవాన్ని అవమానించడమే తిరుపతి నాయక్
- ఫిర్యాదు అందింది.. పరిశీలన అనంతరం చట్టప్రకారం చర్యలు
- రేవల్లి ఎస్సై రజిత

వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగష్టు 19 మీ వార్త

రేవల్లి : రేవల్లి మండలం పరిధిలోని చీర్కేపల్లి గాంధీనగర్‌కు చెందిన జమ్మి మల్లేష్ కులపరమైన అవమానకర వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారం ప్రస్తుతం రేవల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చర్చనీయాంశంగా మారింది. మల్లేష్ మాట్లాడినట్లు చెబుతున్న ఓ ఆడియో రికార్డింగ్ రేవల్లి ప్రెస్‌గ్రూపులో ప్రసారం కావడంతో వివాదం మరింత ముదిరింది.ఈ నేపథ్యంలో చీర్కేపల్లి--గాంధీనగర్ ప్రాంతానికి చెందిన పానుగంటి నితీష్‌కుమార్ రేవల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ ఫిర్యాదులో కులపరమైన అవమానానికి సంబంధించిన ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై బంజారా సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి నాయక్ తీవ్రంగా స్పందించారు.

**370 మంది ఉన్న గ్రూపులో ఇలాంటి వ్యాఖ్యలా...?**

రేవల్లి ప్రెస్‌గ్రూపులో సుమారు 370 మంది సభ్యులు ఉన్నారని, అందులో పాత్రికేయులు, అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, మేధావులు తదితరులు ఉన్నారని తిరుపతి నాయక్ పేర్కొన్నారు. అలాంటి గ్రూపులో కులపరమైన వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని ఆయన ఆరోపించారు.కులాన్ని దూషించడం నీ సంస్కారాన్ని చూపిస్తుంది. మా విలువను కాదు, మా ఆత్మగౌరవాన్ని అవమానించే హక్కు ఎవరిచ్చారు? అంటూ జమ్మి మల్లేష్‌ను ప్రశ్నించారు.



**ఎస్సైని సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్...**

ఈ వ్యవహారంలో రేవల్లి ఎస్సై స్వయంగా స్పందించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు. బాధిత దళిత సమాజానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే వనపర్తి ఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.అదేవిధంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై కాంగ్రెస్ పార్టీ కూడా చర్యలు తీసుకోవాలని, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

**సోషల్ మీడియా ద్వారా జరిగింది... డీఎస్పీ అనుమతి కోసం పంపాం...**

ఈ వ్యవహారంపై రేవల్లి ఎస్సై రజితను వివరణ కోరగా, ఫిర్యాదు అందినట్లు తెలిపారు. అయితే ఈ వ్యవహారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ద్వారా జరిగినందున ఐటీ చట్టానికి సంబంధించిన అంశాలు కూడా ఉన్నాయని ఆమె వివరించారు.ఈ కేసు విషయంలో డీఎస్పీకి అనుమతి కోసం ప్రతిపాదన పంపినట్లు, అనుమతి వచ్చిన అనంతరం చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ప్రస్తుతం కేసు నమోదు కాలేదని, ఫిర్యాదు/పిటిషన్ దశలో ఉందని ఆమె స్పష్టం చేసినట్లు సమాచారం.

**కేసు నమోదవుతుందా? తదుపరి చర్యలపై ఆసక్తి...**

ఒకవైపు కులపరమైన అవమానానికి సంబంధించిన ఆరోపణలు, మరోవైపు సోషల్ మీడియా ద్వారా వ్యాఖ్యలు చేశారనే అంశం తెరపైకి రావడంతో



పోలీసులు ఏ సెక్షన్ల కింద చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు, ఆడియో రికార్డింగ్ నిజస్వరూపం, అందులోని వ్యాఖ్యల పూర్తి నేపథ్యం, బాధితుడి కులపరమైన గుర్తింపు, సంఘటనకు సంబంధించిన ఇతర ఆధారాలను పోలీసులు పరిశీలించాల్సి ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి వాదన కూడా వెలుగులోకి రావాల్సి ఉంది.

**ఆడియోపై పోలీసుల దృష్టి...**

వివాదానికి కేంద్రబిందువుగా ఉన్న ఆడియో రికార్డింగ్‌ను పోలీసులు పరిశీలిస్తారా, దాని అసలుదనం ఎలా నిర్ధారిస్తారు,ఆడియోను ఎవరు రికార్డు చేశారు, ఎప్పుడు రికార్డు చేశారు.అది ఎడిట్ చేయబడిందా,వంటి అంశాలు దర్యాప్తులో కీలకంగా మారనున్నాయి.అలాగే ప్రెస్‌గ్రూపులో ఆ రికార్డింగ్ ఎలా ప్రసారం అయింది, దాన్ని ఎవరు పోస్టు చేశారు, దాని మూలం ఏమిటనే అంశాలను కూడా పోలీసులు పరిశీలించే అవకాశం ఉంది.

**పోలీసుల నిర్ణయంపైనే ఉత్కంఠ...**

ప్రస్తుతం కేసు నమోదు కాలేదని రేవల్లి ఎస్సై స్పష్టం చేయడంతో, డీఎస్పీకి పంపిన ప్రతిపాదనపై ఎలాంటి నిర్ణయం వస్తుందన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఫిర్యాదులోని ఆరోపణలు, అందుబాటులో ఉన్న ఆధారాలు, ఆడియో రికార్డింగ్, సోషల్ మీడియా అంశాలను పరిశీలించిన అనంతరం పోలీసులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. కాగా, జమ్మి మల్లేష్‌పై వచ్చిన ఆరోపణలు నిర్ధారణ అయినవిగా పరిగణించరాదు.

**పోలీసుల తదుపరి అడుగు ఏంటి?**

ఫిర్యాదు ప్రస్తుతం పరిశీలనలో ఉన్న నేపథ్యంలో డీఎస్పీ స్థాయి నుంచి ఎలాంటి ఆదేశాలు వస్తాయి? ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా? ఏ చట్టాల కింద చర్యలు తీసుకుంటారు? అనే అంశాలపై స్థానికంగా ఉత్కంఠ నెలకొంది...

# నానో యూరియా, నానో డీఏపీపై రైతులకు అవగాహన

**కాసిపేట, ఆగస్టు 19:(మన మీ వార్త మండల ప్రతినిధి)**

కాసిపేట గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డీఏపీ వినియోగంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పంట క్షేత్ర ప్రదర్శన చేపట్టి నానో ఎరువుల వినియోగ విధానం, పంటకు అవసరమైన పోషక యాజమాన్యంలో వాటి పాత్ర, సరైన పంట దశలో వినియోగించే పద్ధతులను రైతులకు వివరించారు. నానో యూరియా ఆకులపై పిచికారీ చేయడం ద్వారా పంటకు అవసరమైన నత్రజని పోషకాన్ని సమర్థవంతంగా అందించేందుకు తోడ్పడుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. పంటలో ఆకుపచ్చదనం, మొక్కల ఎదుగుదలకు సహకరిస్తుందని పేర్కొన్నారు. నానో డీఏపీ ద్వారా నత్రజని, భాస్వరం పోషకాలను అందించడంతో పాటు వేర్ల అభివృద్ధి, మొక్కల ప్రారంభ ఎదుగుదలకు తోడ్పడుతుందని వివరించారు. నానో యూరియా, నానో డీఏపీలను సంప్రదాయ ఎరువులకు పూర్తిస్థాయి ప్రత్యామ్నాయంగా భావించకుండా, సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా వినియోగించాలని రైతులకు సూచించారు. పంటకు సిఫారసు చేసిన దశలో, సూచించిన మోతాదులోనే ఆకులపై పిచికారీ చేయాలని తెలిపారు. ఇతర వ్యవసాయ ఉత్పత్తులతో కలిపి వినియోగించే ముందు సంబంధిత సాంకేతిక సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సీహెచ్ ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి సాగర్, రైతులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా కొనసాగిన ఏజెన్సీ బంద్

**కాసిపేట, ఆగస్టు 19:(మన మీ వార్త మండల ప్రతినిధి)**

ఆదివాసీల హక్కుల పరిరక్షణ, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి 'తుడుం దెబ్బ' రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం చేపట్టిన ఏజెన్సీ బంద్ కాసిపేట మండలంలో ప్రశాంతంగా కొనసాగింది. వ్యాపారులు, పాఠశాలల యాజమాన్యాలు, ఉద్యోగులు, యువత, ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపారు. ఉదయం నుంచే పలు వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి.

ఈ సందర్భంగా తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగ నియామకాల విషయంలో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 29 శాఖల్లోని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని, ఎంఎస్ జీవో నంబర్ 3తో పాటు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని కోరారు.

పోలీసుశాఖలో సాధారణ జీవోల ప్రకారం నోటిఫికేషన్లు జారీ చేయడం వల్ల ఐదో షెడ్యూల్ ప్రాంతానికి చెందిన ఆదివాసీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ, ఐదో షెడ్యూల్ ప్రాంతాల ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సలహా కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

రానున్న ఉద్యోగ నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గిరిజనుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, పేసా చట్టం అమలు, జల్--జంగల్--జమీన్ హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు ఆడే జంగు, జిల్లా అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నవనందుల అరుణ్, మండల గౌరవ అధ్యక్షుడు ఆత్రం జంగు, మండల అధ్యక్షుడు మంగ శ్రీకాంత్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందూర్ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఆత్రం మహేష్, ఉపాధ్యక్షుడు మడవి మధుకర్, కార్యదర్శి కోవ వినోద్, విద్యార్థి సంఘం కోశాధికారి చిక్రం రాందాస్, సిడం సీతారాం, కనక గోవర్ధన్, పెంద్రం రామ్‌దాస్, రెడ్డి లక్ష్మణ్, కోవ ధర్మ, ఆదివాసీ పెద్దలు, యువత పాల్గొన్నారు.







# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా, ఆగస్టు 19(మీ వార్త న్యూస్)**

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్ల గుర్తింపు, ఓటర్ల వివరాల్లోని వ్యత్యాసాలు, అనామలీస్ పరిశీలనను నిర్దేశిత నిబంధనల మేరకు పూర్తి చేయాలని సూచించారు.

బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లాల వారీగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల వివరాల్లో ఏవైనా వ్యత్యాసాలు, అనామలీస్ గుర్తించినట్లయితే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై తమ పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా వారికి అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు.

ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా అందే దరఖాస్తులను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడంతో పాటు, అనర్హులైన పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు, శిక్షణ అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సిబ్బందికి ఎదురయ్యే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాలో ఎస్ఐఆర్ కింద చేపట్టాల్సిన కార్యక్రమాలకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి దశకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి అధికారులకు అవసరమైన వివరాలను ఎప్పటికప్పుడు అందజేయాలని సూచించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ల జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత కీలకమైనందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**కాశీపేట,ఆగస్టు 19:(మన మీ వార్త మండల ప్రతినిధి)**

అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ నేత, వార్డు సభ్యుడు పొడేటి చంద్రగౌడ్ తండ్రి పొడేటి గంగన్న కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బుధవారం పరామర్శించారు. గంగన్న మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో కలిసి ఓదార్చారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు. అనంతరం తనవంతుగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గొంది వెంకట రమణ, రంగు రమేష్, దేవనపల్లి లక్ష్మణ్, కొడప భీమ్‌రావు, తిరుపతి, పొడేటి రాజాగౌడ్, పొడేటి సుమన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు పుట్టినరోజున మొక్కలు నాటి సరికొత్త సందేశం

**- కటౌట్లు కాదు,మొక్కలే మా మెగా సెలబ్రేషన్!**

**- సెలబ్రేషన్‌లోనూ సామాజిక బాధ్యత... మెగా యూత్**



చెట్లు నాటుతున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సాయికుమార్, జనసేన జిల్లా నాయకులు సిద్దుతో పాటు విద్యార్థులు

**చెన్నూర్, ఆగస్టు 19 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )**

మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని మెగా యూత్ ఫోర్స్ మంచిర్యాల జిల్లా నాయకుడు సిద్దు ఆధ్వర్యంలో చెన్నూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెగా యూత్ ఫోర్స్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ కాసరాజు హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ.. చిరంజీవి అభిమానమంటే కేవలం సంబరాలు, కటౌట్లు, ఫ్లెక్సీలు కాదు.. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో ఆ అభిమానాన్ని చాటుకోవడమే నిజమైన అభిమానం అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కదిలి రావాలని, పచ్చదనం పెంచి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ టీం సీనియర్ జనసేన నాయకులు రాజా రవికిరణ్, బాలు, సాయి మామిడి, రఘు, సాయి కిరణ్, పొన్నం సాయి, సాయి ఆడేటి, చెన్నూర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అలగం సాయికుమార్, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించాలి

**- పప్పు, నూనె గింజల సాగుతో మేలు**

**- రైతులకు అవగాహన కల్పిస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రసాద్**



**చెన్నూర్, ఆగస్టు 19 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )**

వర్షాభావ పరిస్థితులు పొంచి ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, నీటి లభ్యతకు అనుగుణంగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. బుధవారం అస్నాద్ గ్రామంలో చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రసాద్ రైతులతో సమావేశమై ఆరుతడి పరిస్థితుల్లో పంటల సాగుపై అవగాహన కల్పించారు. ప్రసాద్ మాట్లాడుతూ.. ఈసారి ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి పంటల దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా పప్పు దినుసులు, కూరగాయలు, నూనె గింజల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా వేరుశనగ, నువ్వులు, ఆముదం వంటి నూనె పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించవచ్చన్నారు. అలాగే ఒకే పంటను పదేపదే సాగు చేయకుండా పంట మార్పిడి విధానాన్ని పాటించాలని రైతులకు సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికలో ముందుచూపుతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అస్నాద్ గ్రామ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారి శివరంజని, గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

**గోదావరిఖని :** స్థానిక ఫోటో భవన్ లో 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలలో ముందు కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల సమర్పించి తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జెండా ఆవిష్కరణ ఇద్దరు సీనియర్ ఫోటోగ్రాఫర్లు కొండ శ్రీశైలం, గడ్డం బ్రహ్మచారి దంపతులకు శాలువాతో,సన్మాన పత్రంతో, పట్టుబట్టలతో ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం ప్రపంచ ఫోటోగ్రఫీ డే కేకు ను కట్ చేసి చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులు శనగరపు మల్లేష్ ,దుస్సా మహేష్, రామగిరి శ్రీనివాస్ కన్వీనర్ ఎలగందుల శ్రీనివాస్, బండారి ప్రసాద్, ఎర్ర పవన్ కళ్యాణ్ లతో పాటు సీనియర్ ఫోటోగ్రాఫర్లు మరియు అసోసియేషన్ సభ్యులు హాజరు కావడం జరిగింది.

## వ్యవసాయ కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ

మన మీ వార్త న్యూస్, ఆగష్టు 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నిజామాబాద్ ఉమ్మడి? జిల్లాకు మంజూరైన నూతన వ్యవసాయ కళాశాల భవనాల నిర్మాణానికి బుధవారం ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, తెయూ వీసీ యాదగిరిరావుతో కలిసి భూమిపూజ చేశారు. రూ. 123 కోట్ల తో చేపట్టనున్నట్లు జానయ్య తెలిపారు.

**కళాశాలలో 120 సీట్లు..**

డిచ్ పల్లి వ్యవసాయ కళాశాల తెలంగాణ రాష్ట్రంలో 11వ కళాశాల అని చెప్పారు. హుజూర్?నగర్, కొడంగల్?లో పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక వ్యవసాయ కళాశాల ఉన్నట్లేనని వివరించారు. కళాశాలలో 120 సీట్లు ఉంటాయని, వచ్చె ఏడాది నాటి విద్యార్థులకు భవన నిర్మాణం జరిగే విధంగా శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కళాశాలకు 2026 ఫిబవరి 6న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారన్నారు.

**అగ్రికల్చరల్ కాలేజ్ బిల్డింగ్ నాలుగు బ్లాక్ లు**

వ్యవసాయ కళాశాలలో పూర్తిస్థాయిలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తామని, నాలుగు బ్లాక్ లు అదనంగా ఉంటాయని వీసీ జానయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ డీన్ డాక్టర్ ఝాన్సీ రాణి గారు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సీహెచ్ వేణు గోపాల్ రెడ్డి, డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్, ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ కేవీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## సీపీ కార్యాలయంలో రికార్డులను పక్కాగా రూపొందించాలి

మన మీ వార్త న్యూస్, ఆగష్టు 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నగరంలోని (నిజామాబాద్ ) సీపీ కార్యాలయంలో కేసుల రికార్డులను పక్కాగా రూపొందించాలని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. కార్యాలయంలోని సీసీఆర్‌బీ సెక్షన్ ను బుధవారం ఆయన తనిఖీ చేశారు.

**నేర గణాంకాలు.. దర్యాప్తు పురోగతి**

సీసీఆర్ బీ సెక్షన్‌లో నిర్వహిస్తున్న కేసుల నమోదు, నేర గణాంకాలు , దర్యాప్తు పురోగతి వివరాలను సీపీ తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, పోలీస్ స్టేషన్ల నుంచి అందుతున్న కేసుల వివరాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల వివరాలను సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కేసులకు సంబంధించిన రికార్డులు, గణాంకాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.

**సమన్వయంతో పనిచేయాలి**

నేరాలపై సమగ్ర గణాంకాలను సిద్ధం చేసి, వాటి ఆధారంగా నేర నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీపీ ఆదేశించారు. సీసీఆర్?బీ విభాగం, పోలీస్ స్టేషన్ల మధ్య సమన్వయం మరింత మెరుగుపర్చి, కేసుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించాలని కమిషనర్ సూచించారు. కేసుల దర్యాప్తు, పురోగతికి సంబంధించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు సకాలంలో అందిస్తూ, పోలీసు శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా కొనసాగించేలా సీసీఆర్బీ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్, సీసీఆర్?బీ ఏసీపీ గురునాయుడు, సీఐ అంజయ్య, పాండేరావు, ఎస్సై వరప్రసాద్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నుడా ఛైర్మన్ జన్మదిన వేడుకలు

మన మీ వార్త న్యూస్, ఆగష్టు 19, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



నుడా ఛైర్మన్ కేశ వేణు జన్మదిన వేడుకలను నగరం నిజామాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'కేశ వేణు అన్న' యూత్? ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం..**

ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జీజీహెచ్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే నీలకంఠేశ్వర మందిరం, పాత మున్సిపల్ ఆఫీస్, వినాయకనగర్ రుక్మిణీ ఛాంబర్ వద్ద అన్నదానం చేశారు. అలాగే గుండారంలోని నిర్మల భవన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేశ మహేష్, సిరిగిరి తిరుపతి, బింగి మధు, కోర్వా రాజు, దేవిదాస్, ప్రవీణ్, సుజిత్, గాలి ప్రసాద్, ఆమీర్, నోమన్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి పథకాల ఏర్పాటుకు అనువైన స్థల పరిశీలన

మన మీ వార్త ఆగస్టు19:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ఆగస్టు 19,2026 ఖిలా వరంగల్ పరిధిలోని మామునూరు గ్రామం పరిధిలో ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలుకు స్థల పరిశీలన లో భాగంగా ఏటీఎస్.,ఏటీసీ., మరియు ఎలక్ట్రికల్ ఈవీ బస్ ఛార్జింగ్ స్టేషన్, మరియు ఆర్ టి ఓ ఆఫీస్, తదితర అభివృద్ధి పథకాల ఏర్పాటుకు బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ,రిటైర్డ్ ఐపీఎస్ గారు , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, ఆర్డీవో సుమ గార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు గారు మాట్లాడుతూ ... ప్రజా ప్రయోజనాలకు సానుకూలమైన స్థల పరిశీలనతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేపట్టేలా అనువైన స్థల పరిశీలన పై చర్యలు తీసుకోవాలని,అలాగే ఎయిర్పోర్ట్ అభివృద్ధికి తోడుగా మరెన్నో అభివృద్ధి పథకాల అమలుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, సంబధిత రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్క ఫోటో వెయ్యి మాటల నిజాన్ని చూపించే శక్తి ఫోటో జర్నలిజానిదే జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

- చరిత్రకు సజీవ సాక్ష్యాలు.. తరతరాలకు జ్ఞాపకాల వారధులు ఫోటోలు
- సృజనాత్మకతతో సమాజాన్ని చైతన్యపరిచే శక్తి ఫోటోగ్రఫీ
- ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో జర్నలిస్టులకు ఎస్పీ శుభాకాంక్షలు

వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగష్టు 19 మీ వార్త





ఒక్క ఫోటో వెయ్యి మాటల భావాన్ని చెబుతుంది ఒక క్షణాన్ని శాశ్వత జ్ఞాపకంగా నిలుపుతుంది.. ఒక తరానికి చెందిన చరిత్రను మరో తరానికి అందిస్తుంది. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ఎలాంటి అలంకరణ లేకుండా ప్రజల కళ్లముందుంచే శక్తి ఫోటో జర్నలిజానిదని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అన్నారు. బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఫోటో జర్నలిస్ట్ లతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,ఐపీఎస్ కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి ఫోటో జర్నలిస్టులకు శుభాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...

ఒక్క ఫోటో వెయ్యి మాటలకు సమానం. ఒక క్షణాన్ని బంధించే కెమెరా ఆ క్షణాన్ని చరిత్రగా నిలబెట్టే శక్తిని కలిగి ఉంటుంది. సమాజంలో జరిగే ప్రతి సంఘటనకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తూ, నిజాన్ని ఎలాంటి భేషజం లేకుండా ప్రజల కళ్లముందుంచే శక్తివంతమైన మాధ్యమం ఫోటో జర్నలిజం ఫోటోగ్రఫీ కేవలం ఒక కళ మాత్రమే కాదు. అది చరిత్రను భద్రపరిచే బాధ్యత, సమాజాన్ని ప్రతిబింబించే అద్దం, వాస్తవాలను వెలుగులోకి తెచ్చే ఆయుధం. మన సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక మార్పులు, ప్రజల జీవన విధానం, కీలక సంఘటనలు. ఇవన్నింటినీ భావితరాలకు అందించే సజీవ దస్తావేజులు ఛాయాచిత్రాలు. ఒక మంచి ఫోటోలో ఒక కథ ఉంటుంది.ఒక భావోద్వేగం ఉంటుంది . ఒక సందేశం ఉంటుంది. ఒక చరిత్ర ఉంటుంది,ముఖ్యంగా ఫోటో జర్నలిస్టులు ప్రతికూల పరిస్థితుల్లోనూ సంఘటనలను ప్రజల ముందుకు తీసుకురావడంలో చేస్తున్న కృషి అభినందనీయం. సమాజానికి వాస్తవాలను చూపిస్తూ ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్పించడంలో వారి పాత్ర ఎంతో కీలకం. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో జర్నలిస్టులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ కెమెరా ఎల్లప్పుడూ నిజాన్ని బంధిస్తూ సమాజానికి స్ఫూర్తినిచ్చే చిత్రాలను ఆవిష్కరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ నాయక్, వనపర్తి సీఐ, సుగంధ రత్నం, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, అన్ని పత్రికల ఫోటో జర్నలిస్టులు, రాము, బాలరాజు, యూసుఫ్ యాదిరెడ్డి, లోకేష్, శ్రీకాంత్, మహేష్, ఆంజనేయులు, జ్ఞానమూర్తి వినోద్ తదితరులు పాల్గొన్నారు...

# నీట్ పీజీ 2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మన మీ వార్త ఆగస్టు 19:
వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్: నీట్ పీజీ 2026 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టి, పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం నీట్ పరీక్ష ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వరంగల్‌లోని బాలాజీ ఇన్స్టిట్యూట్, లక్నేపల్లి , నర్సంపేట లో నీట్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినందున, అట్టి ఏర్పాట్లను పకడ్బడిగా ఏర్పాట్లు చేయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రంలో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, పరీక్ష నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకునేలా అవసరమైన సమాచారాన్ని అందించాలని, పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్ష నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టడంతో పాటు, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్షలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డిఆర్వో విజయ లక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్

మన మీ వార్త ఆగస్టు19:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



బుధవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు, , మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ గర్భిణీల ~ాచీజ రిజిస్ట్రేషన్‌ను వంద శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నివారించగల అబార్షన్లు జరగకుండా అవసరమైన అవగాహన, వైద్య సేవలు మరియు పర్యవేక్షణ చేపట్టాలని, 14--15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్‌ను వంద శాతం అందించేలా చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టి, వ్యాధుల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఫైలేరియా బాధితులు అర్హత మేరకు పెన్షన్‌కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించి, అవసరమైన సహాయాన్ని అందించాలని అన్నారు.


నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ స్క్రీనింగ్‌ను వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కేంద్రాల్లో నిర్ణీత సమయపాలన పాటిస్తూ, ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించాలని సూచించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సూచించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. ప్రమీలారావు, డా. సుధీర్‌రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు శివ, అర్జున్, ప్రాథమిక వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఓటరు జాబితాపై వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్



మన మీ వార్త ఆగస్టు 19:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో సమగ్ర ఓటరు జాబితాపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమగ్ర ఓటరు జాబితా తయారీ, ఓటర్ల వివరాల పరిశీలన, సవరణలు, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని, సమగ్ర ఓటరు జాబితా ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

## జనగామ పొగాకు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల వినియోగం, విక్రయాలపై నిఘా పెంచాలి
- అవగాహన కార్యక్రమాలతో హెచ్ఐవీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా






మన మీ వార్త ఆగస్టు19:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

పొగాకు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో పొగాకు నివారణ, న్యాకో కార్యక్రమాలపై డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాజిల్లా కమిటీ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..

బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం నేరమని, ఈ నియమాన్ని ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల వినియోగం, విక్రయాలపై నిఘా పెంచాలన్నారు.

పోలీసుల సహకారంతో దాడులు నిర్వహించి, కోట్పా యాక్ట్ ను కఠినంగా అమలు చేయాలని అదేశించారు.

హెచ్ఐవి పరీక్షలను విరివిగా చేపట్టి, ప్రజలకు అవగాహన సమావేశాలు నిర్వహించి, తద్వారా హెచ్ఐవి రహిత జిల్లాను నిర్మించాలని సూచించారు.

హెచ్ఐవి/ఎయిడ్స్/ ఎస్టిఐలపై తీవ్రతర ఐఇసి ప్రచార కార్యక్రమానికి సంబంధించిన ~= ాఘిఅ ఎశీఐవ మెటీరియల్ ను వారు ఆవిష్కరించారు.

ఈ సమీక్ష సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ వాణి శ్రీ, డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, పిఒఎన్సిడి డాక్టర్ సిద్ధార్థ రెడ్డి, డిఎస్ఓ డాక్టర్. శ్రావ్య, న్యాకో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ సర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను ప్రారంభించాలి

డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులో పరిష్కరించాలి

అర్హత కలిగిన ప్రతి ఓటరు హక్కును పరిరక్షించేందుకు అన్ని చర్యలు

జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

మన మీ వార్తఆగస్టు 19:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

సర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చాహత్ బాజ్ పాయి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఆగస్టు 17న విడుదలైన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అన్ని స్థాయిల్లో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించి, వారి నుంచి వచ్చే అభిప్రాయాలు, క్లెయిమ్స్, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించిన అనామలీస్ (ూఅశీఝఎశ్రీఱవం), మ్యాపింగ్ జరగని ఓటర్ల వివరాలను పరిశీలించాలని, సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. నోటీసుల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టి, సంబంధిత ఓటర్లకు తమ వివరణను అందించే అవకాశం కల్పించాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులో పరిష్కరించాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ప్రతి దశను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సూచించారు.




పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నోటీసుల జారీ అనంతరం ఓటర్ల నుంచి అందే వివరణలు, సంబంధిత పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ వీసీ లో కలెక్టర్ మాట్లాడుతూ....మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ గుర్తించిన వారికి నోటీసులు జారీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అందే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా జిల్లాలో అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఓటరు హక్కును పరిరక్షించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో ఆర్డీవోలు వెంకటేష్, వెంకన్న, ఎలక్షన్ సూపరింటెండెంట్ జగత్ సింగ్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హన్మకొండ ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

– గ్రేటర్ వరంగల్ నగరాన్ని క్లీన్, గ్రీన్ సిటీగా మార్చేందుకు సరైన ప్రణాళికలను రూపొందించాలి

– హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త ఆగస్టు19:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయం ఛాంబర్ నుండి...గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ( సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ )పై మున్సిపల్ అధికారులు, ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ , ఐ ఐ టీ చెన్నై, శ్రీచర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ చెన్నై సంస్థల ప్రతినిధులతో సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

కార్పొరేషన్ పరిధిలో ఘన వ్యర్థాల (తడి, పొడి చెత్త వ్యర్థాల)నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ తడి, పొడి చెత్త వ్యర్థాల నిర్వహణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెరుగైన నిర్వహణ కోసం తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. పెరుగుతున్న ఘన వ్యర్థాల సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం చూపేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇళ్ల నుండి వచ్చే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి సేకరించడం ద్వారా వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టవచ్చన్నారు





ప్రజలకు ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల సహకారం,మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు సమన్వయంతో పనిచేస్తే నగరం క్లీన్, గ్రీన్ సిటీగా మారుతుందన్నారు.

ఘనవిర్థాల నిర్వహణపై సరైన ప్రణాళిక పరిశోధనతో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ను రాబోయే ఐదు సంవత్సరాలలో స్వచ్ఛత నగరంగా మార్చేందుకు కృషి చేయాలన్నారు.

గ్రేటర్ వరంగల్ నగరంలో నిర్వహణపై పరిష్కార చర్యలకు పరిశోధన, నిర్వహణ సహాయ సహకారాలు అందిస్తూ .+ఔవీజ స్వచ్ఛ సిటీ గా మార్చుటకు రాబోయే 5 సంవత్సరాలలో చేయూత అందించుటకు మీా స్వామినాథన్ రీసర్చ్ ఫౌండేషన్ ఐఐటీ మద్రాస్, శ్రీచర్ ఇన్స్టిట్యూట్ అఫ్ హైయర్ ఎడ్యుకేషన్ చెన్నై ముందుకు రావటం జరిగింది.

ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ప్రతిభా గణేషన్, రాజమోహన్ రెడ్డి, సంస్థల ప్రతినిధులు హర్షవర్ధన్, అరవింద్, గౌతమ్ కృష్ణ , ఇందుమతి, తానీషి పొన్నమ్మ, అన్నపూర్ణ కశ్యప్, ప్రీతి, దివ్య, మాలవి, తదితరులు పాల్గొన్నారు.

# మందుల వార్షిక ఇండెంట్ లను పారదర్శకంగా పెట్టాలి.

– జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్.

మన మీ వార్త ఆగస్టు19: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మందుల కొరతను నివారించేందుకు.. మందుల వార్షిక ఇండెంట్ లను ఆస్పత్రిలోని అన్ని స్పెషలిస్ట్ విభాగాల సంబంధిత వైద్యులు ఫార్మసీ అధికారులు సంయుక్తంగా సమన్వయంగా అవసరమైన ఇండెంట్లను రూపొందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు .బుధవారం ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర వైద్య మరియు మౌలిక సౌకర్యాల అభివృద్ధి సంస్థ (టి జి ఎం ఎస్ ఐ డి ) సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ అధికారులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసుపత్రికి చెందిన అన్ని స్పెషలిస్ట్ విభాగాధిపతులు అసోసియేట్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫార్మసీ విభాగం అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు సర్జికల్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మందుల కొరత నివారించేందుకు సెంట్రల్ మెడిసిన్ స్టోర్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయంగా మందుల కొరత రాకుండా చూసుకోవాలన్నారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలకు చెందిన వైద్యులందరూ సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ద్వారా సరఫరా అవుతున్న మందులు సర్జికల్స్ ఆసుపత్రి అవసరాల మేరకు వినియోగం ఆధారంగా ఎప్పటికప్పుడు మందులను తెప్పించుకుంటూ మందుల కొరత రాకుండా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.



పూర్వపు వరంగల్ సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఇంచార్జ్ ఫార్మసీ ఆఫీసర్ ఉప్పు భాస్కరరావు మాట్లాడుతూ ఇకపై తరచూ ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో వైద్యులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ మందుల కొరత నివారించవచ్చని అన్నారు సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ద్వారా ఆసుపత్రులకు సరఫరా చేస్తున్న 628 మందుల, 536 సర్జికల్స్ సంబంధించిన బుక్లెట్లను ఆస్పత్రిలోని అందరు వైద్యులకు అందజేశారు. ఈసందర్భంగా సి ఎం ఎస్ ద్వారా పంపిణీ అయ్యే పుస్తకాలను వైద్యులకు అందించారు. ఈ సమావేశంలో జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ బిక్షపతి రావు, తోపాటు డాక్టర్ రామ్మోహన్ డాక్టర్ ఉషారాణి,డాక్టర్ శ్రీకళ,డాక్టర్ లక్పతి డాక్టర్ సుప్రియ డాక్టర్ అనూష ఫార్మసీ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, ములుగు జిల్లా సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ఫార్మసీ అధికారులు సమ్ములు, కే శ్రీనివాస్ సి ఎం ఎస్ సిబ్బంది పి రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగ నియామకాల్లో అన్యాయాన్ని నిరసిస్తూ బంద్

**ఆదివాసీల బంద్ విజయవంతం**

**1/70 చట్టం, జీవో నెం.3 పునరుద్ధరించాలి ? 75 శాతం రిజర్వేషన్ కల్పించాలి**



**తాండూర్:** పోలీస్ ఉద్యోగ నియామకాల్లో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ, రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం ఆదివాసీ సంఘాలు, తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ పిలుపు మేరకు బుధవారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. బంద్ ప్రభావంతో మండలంలో సాధారణ జనజీవనం స్తంభించింది. వర్తక, వాణిజ్య సంస్థలు, వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి.ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాలు, తుడుందెబ్బ నాయకులు బంద్‌ను పర్యవేక్షించారు. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తాండూర్ మండల అధ్యక్షుడు యపాల సమ్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మణికుమార్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కుర్సెంగ బాపురావు మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగ నియామకాల్లో స్థానిక ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుతం విడుదలైన నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంత అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత లేకుండా సాధారణ విధానంలో నియామకాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వేలాది మంది ఆదివాసీ యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. విద్య, ఆర్థిక, ఉపాధి రంగాల్లో ఇప్పటికే అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఆదివాసీ యువతకు ఉన్న ప్రత్యేక అవకాశాలను తొలగించడం సరికాదన్నారు.ఆదివాసీ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో గతంలో అమలులో ఉన్న 1/70 చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, గిరిజనుల రక్షణకు సంబంధించిన జీవో నెం.3ను పునరుద్ధరించాలని, ఏజెన్సీ ప్రాంత యువతకు 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని కోరారు.తమ డిమాండ్ల సాధన కోసం తుడుందెబ్బ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌కు సహకరించిన వ్యాపారులు, ప్రజలు, విద్యాసంస్థల నిర్వాహకులు, యువతకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అరికిల శంకర్, మండల గౌరవ అధ్యక్షుడు అల్లకొండ భీమయ్య, మండల ప్రధాన కార్యదర్శి బుర్స ప్రవీణ్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పసుల ధర్మయ్య, మండల నాయకులు మండిగ చిన్నయ్య, మండిగ జగదీష్, మేడి రాజు, మండిగ పోశెట్టి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా ధర్మారెడ్డి హౌస్ అరెస్ట్..

– రేవంత్ రెడ్డికి భయమెందుకు?

పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనుమకొండ: నర్సంపేట బంద్ నేపథ్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల పక్షాన ప్రశ్నిస్తే నిర్బంధం.. ప్రభుత్వాన్ని నిలదీస్తే హౌస్ అరెస్ట్.. ఇదేనా కాంగ్రెస్ చెప్పుకునే ప్రజా పాలన? అని చల్లా ధర్మారెడ్డి ప్రశ్నించారు. నర్సంపేట ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌కు పిలుపునిచ్చి నిరసన వ్యక్తం చేస్తుంటే.. ఉద్యమానికి మద్దతు తెలిపే నాయకులను పోలీసులు అడ్డుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. "విగ్రహం తొలగిస్తే చరిత్ర చెరిగిపోదు.. నాయకుడిని నిర్బంధిస్తే ప్రజల గొంతు మూగబోదు" అని చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి విగ్రహాన్ని తొలగించడం ద్వారా ఆయనపై ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చెరిపేయలేరని స్పష్టం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి జరిగిన అవమానంపై ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని అణచివేయడం ఎవరి తరం కాదన్నారు. "నన్ను హౌస్ అరెస్ట్ చేయడం కాదు.. ప్రజాస్వామ్యాన్ని హౌస్ అరెస్ట్ చేయడమే. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు.. గొంతు నొక్కి ప్రజల ఆగ్రహాన్ని అణచలేరు" అని చల్లా ధర్మారెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తన తప్పును సరిదిద్దుకుని పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని, అక్రమ నిర్బంధాలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనుమకొండ జిల్లా.. పరకాల 189 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పరకాల డివిజన్ ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రాఫర్ల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 19న వరల్డ్ ఫోటోగ్రఫీ డే జరుపుకుంటారు. 1839లో ఫ్రాన్స్ ప్రభుత్వం 'డాగ్యురోటైప్' (తొలి ఫోటోగ్రఫీ ప్రక్రియ) పేటెంటు ప్రపంచానికి ఉచితంగా బహుమతిగా ఇచ్చిన రోజును పురస్కరించుకుని ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. పరకాల డివిజన్కు చెందిన సీనియర్, జూనియర్ ఫోటోగ్రాఫర్లు అందరూ ఒకే చోటికి చేరి ఫోటోగ్రాఫర్ల ఐక్యతకు ప్రతీకగా వారి ప్రత్యేక జెండాను ఆవిష్కరించారు. ఫోటోగ్రఫీ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాల సంక్షేమం, ఒకరికొకరు అండగా నిలబడాలనే ఐక్యతా స్ఫూర్తిని ఈ సందర్భంగా చాటారు. చరిత్రను, స్థానిక సంస్కృతిని, మనుషుల భావోద్వేగాలను భవిష్యత్తు తరాలకు అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎనలేనిదని ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు అన్నారు.. ఈ కార్యక్రమంలో పరకాల డివిజన్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు..

## 187 వ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా జరుపుకున్న మనోహరాబాద్ ఫోటోగ్రఫీ స్టూడియోల యజమానులు



ఆగస్టు 19 మనం మీ వార్త ప్రతినిధి

మనోహరాబాద్ మండల పరిధిలో గల ఫోటో స్టూడియోల యజమానులు 187 వ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కాళ్ళకల్ గ్రామంలో స్వామి వివేకానంద, శివాజీ మహారాజ్, విగ్రహాల వద్ద 108 వ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ పెద్దింటి సత్యం మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు గత 15 సంవత్సరాలుగా ఫోటోగ్రాఫర్లు లక్షలు లక్షలు పెట్టుబడి పెట్టి ప్రస్తుతం ఫోన్లో ఫోటో ఎడిటింగ్ సంబంధించిన వివిధ రకాల ఫోటో వీడియో యాప్ లు రావడంతో లక్షలు పెట్టి కెమెరాలు కొనడంతో సినీ ఇండస్ట్రీకి సంబంధించిన కొందరు వారి కెమెరాలతో పాటు మ్యారేజ్ షూట్ లు వారే చేస్తున్నారని స్టూడియోల యజమానులకు నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఉన్నత స్థాయి క్వాలిటీ కెమెరాలతో వారు తీయడంతో శుభకార్యాలు చేసేవారు వారికే మొగ్గు చూపుతున్నారు. అన్ని ధరలు పెరగడంతో ఇంట్లో పిల్లల చదువులకు షాపు అద్దెలకు ఇబ్బందికరంగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఫోటోగ్రాఫర్లకు ప్రమాద బీమా ఆరోగ్య భీమా ఇన్సూరెన్స్ ఫోటోగ్రాఫర్ గా ప్రభుత్వం చే గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ పెద్దింటి సత్యం, వెంకటేష్, ఎర్ర నర్సింగ్ రావు, సాయిలు, ఆసిఫ్, మహేష్,బాలు గౌడ్,సాయి, మురళి, నవీన్,శేఖర్ లు ఘనంగా జరుపుకున్నారు.

## కమలంలో భారీ పెరుగుతున్న ఆశవాహులు11

**హైదరాబాద్ :** గతేడాది ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య విజయాలు నమోదు చేసి అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లకు గట్టి ఝలక్ ఇచ్చిన భారతీయ జనతా పార్టీ.. రాబోయే ఎమ్మెల్సీ పోరుకు సిద్ధమవుతోంది. నల్గొండ?వరంగల్?ఖమ్మం, మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గాల్లో పట్టు నిలుపుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం పావులు కదుపుతోంది. అయితే ఎన్నికల వ్యూహాల కంటే ముందే పార్టీలో టికెట్ల లొల్లి, అంతర్గత కుమ్ములాటలు తెరపైకి రావడం కాషాయ శిబిరంలో కాకరేపుతోంది.గత ఏడాది కరీంనగర్ మెదక్ నిజామాబాద్?ఆదిలాబాద్ పట్టభద్రుల స్థానం నుంచి చింతపండు అంజిరెడ్డి, అలాగే మెదక్?కరీంనగర్?ఆదిలాబాద్?నిజామాబాద్ ఉపాధ్యాయ స్థానం నుంచి ఎం. కొమరయ్య ఘన విజయం సాధించి పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. అయితే, ఆ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నుంచే మొదలైన అంతర్గత అసంతృప్తి ఇప్పుడు తాజా ఎమ్మెల్సీ పోరులో మరింత తీవ్రరూపం దాలుస్తోంది. పార్టీలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్లకు ప్రాధాన్యమివ్వాలా లేక ఇతర పార్టీల నుంచి వచ్చిన తాజా నేతలకు అవకాశం కల్పించాలా? స్థానిక నేతలకు ఇవ్వాలా లేక బయటి వ్యక్తులను రంగంలోకి దించాలా? అన్న రెండు ప్రధాన ప్రశ్నలు నాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ స్థానం బీజేపీకి ప్రతిష్టాత్మకంగా మారింది. దాదాపు ఆరు లక్షల మంది ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో అగ్రవర్ణాలు, పట్టణ విద్యావంతులే బీజేపీకి ప్రధాన బలం.

## బిజినెస్

# చెలామణిలో 17,600 కోట్ల నోట్లు

ప్రపంచంలో అత్యధికంగా వినియోగంలో ఉండే కరెన్సీల్లో అమెరికా డాలర్, ఐరోపా దేశాల యూరో ముందు స్థానాల్లో ఉంటాయి. అయితే నోట్ల సంఖ్యా పరంగా చూస్తే, వీటి కంటే దేశీయ కరెన్సీ అయిన  రూపాయి (వివిధ విలువలు కలిగినవి రూ. 1, 5, 10, 20, 50, 100, 200, 500) నోట్లే ఎక్కువని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) డిప్యూటీ గవర్నర్ శిరీష్ చంద్ర ముర్ము తెలిపారు. జకార్తాలో జరిగిన బ్యాంక్ ఆఫ్ ఇండొనేషియా క్యాష్ మేనేజ్‌మెంట్ సదస్సులో ఆయన ఈ గణాంకాలను వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో 17,600 కోట్ల కరెన్సీ నోట్లు చెలామణిలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా చెలామణిలో ఉన్న డాలర్ నోట్లు 5,600 కోట్ల కంటే ఇవి 3 రెట్లు ఎక్కువ. యూరో నోట్ల సంఖ్య 3000 కోట్లు కాగా, వీటితో పోలిస్తే 6 రెట్లు అధికం.

ఏటా 3,000 కోట్ల కొత్త నోట్లు: మన దేశంలో లావాదేవీలకు ఎక్కువగా తక్కువ విలువ కలిగిన నోట్లను వినియోగిస్తారు. కొంచెం ఎక్కువ ధర లావాదేవీలు నిర్వహించడానికి ఎక్కువ సంఖ్యలో నోట్లు అవసరమవుతాయి. దేశంలో ఏటా 3,000 కోట్ల వరకు కొత్త నోట్లను ఆర్‌బీఐ ముద్రిస్తోంది. అదే సమయంలో పాడైపోయిన లేదా వాడకానికి పనికిరాని దాదాపు 2,100 కోట్ల నోట్లను ఏటా ధ్వంసం చేస్తోంది.

డిజిటల్ పెరిగినా తగ్గని నగదు: యూపీఐ, డిజిటల్ లావాదేవీలు దూసుకెళ్తున్నా, దేశంలో నగదు చెలామణి రెండంకెల వృద్ధిని నమోదు చేస్తోందని ఆర్‌బీఐ పేర్కొంది. నోట్ల ముద్రణ, పాత నోట్ల మార్పిడి ఖర్చులను తగ్గించడానికి పాలిమర్ నోట్లను తీసుకురావడానికి ఆర్‌బీఐ అడుగులు వేస్తోంది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 325 పాయింట్లు పతనం.. నిఫ్టీ వరుసగా ఏడో రోజూ లాస్




భారత స్టాక్ మార్కెట్ బుధవారం నష్టా?ల్లో ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 325 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 76 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ వరుసగా ఏడో సెషన్‌లో కూడా నష్టపోవడం గమనార్హం. సెన్సెక్స్ ఉదయం 77,218.05 పాయింట్ల వద్ద నష్టాల్లోనే ప్రారంభమైంది. ఆ తర్వాత రోజంతా ట్రేడింగ్ నష్టాల్లోనే కొనసాగింది. సెన్సెక్స్ గరిష్టంగా 77,347.81 పాయింట్లను చేరి, కనిష్టంగా 76,822.89 పాయింట్లకు చేరింది. రోజులో సగటున 524.92 పాయింట్లు నష్టపోయింది. చివరకు 325.78 పాయింట్ల (0.42 శాతం) నష్టంతో 76,909.68 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 76.60 పాయింట్లు (0.32 శాతం) నష్టపోయి 24,078.30 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ ఇలా నష్టాల బాటలో ముగియడం ఇది వరుసగా ఏడోసారి. మరోవైపు బ్రాడర్ మార్కెట్ కూడా నష్టాల్లోనే ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 2.59 పాయింట్లు (0.01 శాతం), బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 67.12 పాయింట్లు (0.73 శాతం) నష్టపోయింది. నిఫ్టీ ఐటీ షేర్లు 0.73 శాతం లాభపడగా, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 0.55 శాతం, నిఫ్టీ ఆటో 0.27 శాతం నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, టైటాన్, సన్ ఫార్మా, కోటక్ బ్యాంక్ లాభాల్లో ముగిశాయి. వీటిలో హెచ్‌సీఎల్ టెక్ షేర్లు 1.73 శాతం లాభపడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్, ఎల్ అండ్ టీ, ఐటీసీ, బజాజ్ ఫినాన్స్, హిందుస్తాన్ యునీలివర్ షేర్లు నష్టపోయాయి. వీటిలో పవర్ గ్రిడ్ షేర్లు 2 శాతం నష్టాలు చవిచూశాయి. డాలర్‌తో రూపాయి స్వల్పంగా.. 2 పైసలు తగ్గింది. 95.76 వద్ద కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 91 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,368 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### యూజ్డ్ కార్ లోన్లకు గిరాకీ

**ముంబై, ఆగస్టు 19:** మార్కెట్‌లో సెకండ్ హ్యాండ్ కార్లకు గిరాకీ ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దీనికి తగ్గట్టుగానే దాని ఫైనాన్సింగ్‌కూ భారీగా ఆదరణ ఉంటున్నది. క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ క్రిఫ్ హై మార్క్ బుధవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం.. కొత్త కార్ల లోన్ మార్కెట్‌తో పోల్చితే యూజ్డ్ కార్ లోన్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతున్నట్టు తేలింది. గత ఐదేండ్లలో న్యూ ఆటో లోన్ పోర్ట్‌ఫోలియో 17.6 శాతం పెరిగింది. 2021 జూన్‌లో రూ.4.4 లక్షల కోట్లుగా ఉంటే.. 2026 జూన్‌లో రూ.9.9 లక్షల కోట్లకు చేరింది. ఇదే సమయంలో యూజ్డ్ కార్ ఫైనాన్సింగ్ 26.2 శాతం వృద్ధితో రూ.1.3 లక్షల కోట్లకు ఎగిసింది. 2021 జూన్‌లో ఇది కేవలం దాదాపు రూ.40,000 కోట్లుగానే ఉన్నట్టు క్రిఫ్ హై మార్క్ తెలిపింది. మార్కెట్‌లో కొత్త వాహనాలను కొనాలంటే కనీసం రూ.5-6 లక్షలైనా పెట్టాల్సి వస్తున్నది. ఎక్కువగా రూ.5-10 లక్షల శ్రేణి వాహనాలకు గిరాకీ ఉంటుండగా, వాటికి తగ్గ లోన్లే తీసుకుంటున్నారు.

# ఐపీవోలకు గ్రే మార్కెట్ జోష్

**జత కలసిన లాభాల లిస్టింగ్**
**పలు ఇష్యూలకు భారీ స్పందన**
**'ఫోమో'తో రిటైల్ ఇన్వెస్టర్ల క్యూ**

కొద్ది రోజులుగా సెకండరీ మార్కెట్లు కన్సాలిడేషన్ బాటలో సాగుతుంటే.. మరోపక్క ప్రైమరీ మార్కెట్లు పలు ఇష్యూలతో సందడి చేస్తున్నాయి. ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందనను అందుకోవడంతోపాటు.. లాభాల లిస్టింగ్‌తో ఐపీవో మార్కెట్లో జోష్ పెంచుతున్నాయి. ఫలితంగా కొత్త ఇష్యూలకు గ్రే(అనధికార అన్‌లిస్టెడ్) మార్కెట్లో ప్రీమియం పెరుగుతోంది. వెరసి ఇన్వెస్టర్లకు బస్ మిస్సవుతున్నామన్న ఆందోళన(ఫోమో) పెరిగి దరఖాస్తు చేసేందుకు క్యూ కడుతున్నారు. తాజాగా లిస్టయిన షిప్‌రాకెట్ ఇష్యూ ధర రూ. 97కాగా.. రూ. 143 వద్ద నిలిచింది. రూ. 285 ధరతో పోలిస్తే బెహారీలాల్ ఇంజనీరింగ్ రూ. 503 వద్ద స్థిరపడింది. ఇక ప్రస్తుతం మిల్కీ మిస్ట్ డెయిరీ(రూ. 140) తాజాగా 10 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి రూ. 200 వద్ద ఫ్రీజయ్యింది. ఈ బాటలో మాల్బియో(రూ. 807) రూ. 1,177కు ఎగసి రూ.1,037 వద్ద ముగిసింది. ధూత్ ట్రాన్స్‌మిషన్(రూ. 871) రూ. 1,404 వద్ద, టెక్నోక్రాఫ్ట్(రూ. 212) రూ. 315 వద్ద, ఎంవీ ఎలక్ట్రోసిస్టమ్స్(రూ. 425) రూ. 570 వద్ద ముగిశాయి.




**అనధికార ప్రీమియం...**

ఇటీవల పలు కంపెనీలు లాభాలతో లిస్టవుతుండటంతో ఐపీవోకు వచ్చే కంపెనీల షేర్లు ముందుగా ట్రేడయ్యే అనధికాం (గ్రే) మార్కెట్లో ప్రీమియం పలుకుతున్నాయి. ఫలితంగా కొత్త ఇష్యూలకు చిన్న ఇన్వెస్టర్లు క్యూ కడుతున్నారు. దీంతో షిప్‌రాకెట్‌కు రిటైలర్ల విభాగంలో 46 రెట్లు, బెహారీ లాల్‌కు 53 రెట్లు అధికంగా స్పందన లభించింది. ఈ బాటలో ఆగ్మంట్, టెంప్సన్స్, సన్‌షైన్ పిక్చర్స్, స్కైవేస్ ఎయిర్, లలితా జ్యువెలరీ ఇష్యూలకు గ్రే మార్కెట్లో ప్రీమియం ధర పలుకుతోంది. రూ. 2,600 కోట్ల సమీకరణ లక్ష్యంగా హారిజన్ ఇండస్ట్రియల్ పార్క్స్, రూ. 1,700 కోట్ల సమీకరణ లక్ష్యంతో లలితా జ్యువెలరీ ఐపీఓలు బుధవారం(19న) ముగిశాయి. ఈ బాటలో నేడు(గురువారం) షేరుకి రూ. 88--93 ధరల శ్రేణితో ఆభరణ వర్తక సంస్థ శంకేష్ జ్యువెలర్స్, రూ. 342--360 ధరల శ్రేణితో  టీవీ ప్రొడక్షన్ సంస్థ సన్‌షైన్ పిక్చర్స్ ఐపీవోలు ముగియనున్నాయి.

**మరో 4 కంపెనీలు...**

గజా క్యాపిటల్ బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ ఐపీవో బుధవారం(19న) ప్రారంభమైంది. ఇందుకు ధరల శ్రేణి షేరుకి రూ. 152--160కాగా.. తద్వారా రూ. 550 కోట్లు అందుకునే యోచనలో ఉంది.  టెంప్సన్స్ ఇన్‌స్ట్రుమెంట్స్(ఇండియా) ఐపీవో నేడు(20న) ప్రారంభంకానుంది. రూ. 825 కోట్ల సమీకరణ కోసం గోల్డ్ అండ్ సిల్వర్ ప్లాట్‌ఫామ్.. ఆగ్మంట్ ఎంటర్‌ప్రైజెస్ రేపు(21న) పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ బాటలో సోమవారం(24న) లాజిస్టిక్స్ కంపెనీ స్కైవేస్ ఎయిర్ సర?వసెస్ పబ్లిక్ ఇష్యూకి రానుంది. తద్వారా రూ. 583 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. గత వారం ఐదు కంపెనీలు ఐపీవోలు చేపట్టగా.. ఈ నెల మొదట్లో మరో మూడు కంపెనీలు నిధుల సమీకరణ చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో 2026లో లిస్టింగ్ బాట పట్టిన కంపెనీల సంఖ్య 55కు చేరనుంది.

**రెండు లిస్టింగ్‌లు సూపర్ హిట్..!**

ఇటీవల పబ్లిక్ ఇష్యూ పూర్తి చేసుకొని, సెకండరీ మార్కెట్లోకి కొత్తగా అడుగుపెట్టిన రెండు కంపెనీల షేర్లు లిస్టింగ్ రోజే ఇన్వెస్టర్లకు లాభాల  పంట పండించాయి. 'షిప్‌రాకెట్ లిమిటెడ్' షేరు ఇష్యూ ధరతో పోలిస్తే 48% పెరగ్గా, 'బెహారీలాల్ ఇంజనీరింగ్' షేరు సైతం ఏకంగా 76% ప్రీమియంతో మెరిసింది.  టేమాసెక్, జొమాటోల పెట్టుబడులున్న ఈ--కామర్స్ ప్లాట్‌ఫామ్ 'షిప్‌రాకెట్' షేరు తొలి రోజే దూసుకెళ్లింది. ఇష్యూ ధర (రూ.97)తో పోలిస్తే బీఎస్ఈలో 34% ప్రీమియంతో రూ.130 వద్ద ప్రారంభమైంది. మార్కెట్ అనిశ?చతుల్లోనూ ఈ షేరుకు కొనుగోళ్ల మద్దతు లభించింది. చివరికి 48% లాభంతో రూ.143 గరిష్ట స్థాయి వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.10,441 కోట్లకు చేరింది.

బెహారీలాల్ భళా..!

ఐరన్, స్టీల్ తయారీ సంస్థ 'బెహారీలాల్ ఇంజనీరింగ్' షేరు మెప్పించింది. ఇష్యూ ధర (రూ.285)తో పోలిస్తే బీఎస్ఈలో 61% ప్రీమియంతో రూ.458 వద్ద లిస్టయ్యింది. ఒకానొక దశలో 89% శాతం ఎగబాకి రూ.537 గరిష్టాన్ని అందుకుంది. చివరకు 76% లాభంతో రూ.503 వద్ద ముగిసింది. ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,125.91 కోట్లుగా నమోదైంది.

**లలితా జ్యువెలరీ.. భేష్**
**ఐపీవోకు 63 రెట్లు స్పందన**

రూ. 190--201 ధరల శ్రేణిలో ఐపీవోకు వచి?చన లలితా జ్యువెలరీకి ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభించింది. ఇష్యూ జ్యువెలరీ కంపెనీలలోనే అత్యధికంగా 63 రెట్లు సబ్?రస్కయిబ్ అయ్యింది. 6,27,61,403 షేర్లు ఆఫర్ చేయగా.. 395 కోట్ల షేర్లకుపైగా బిడ్స్ దాఖలయ్యాయి. క్విబ్ విభాగంలో 145 రెట్లు, సంపన్న వర్గాల నుంచి 74 రెట్లు, రిటైలర్ల నుంచి 12 రెట్లు చొప్పున దరఖాస్తులు లభించాయి. ఇష్యూ ద్వారా కంపెనీ రూ. 1,700 కోట్లు సమీకరించింది. ఈ నెల 24న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలలో లిస్టకానుంది.

## స్పోర్ట్స్

# లంకను కూల్చేసి.. 165 రన్స్ తేడాతో గెలుపు

**మొత్తం10 వికెట్లతో చెలరేగిన సుతార్**
**600వ భారత్ జయకేతనం**

గాలె: తమ టెస్టు క్రికెట్‌లో 600వ మ్యాచ్‌ను భారత్ మధుర జ్ఞాపకంగా మార్చుకుంది. శ్రీలంకతో జరిగిన ఈ చారిత్రక మ్యాచ్‌లో భారీ విజయం అందుకుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో పెద్దగా అనుభవం లేని జట్టుతో బరిలోకి దిగిన టీమిండియా అన్ని విభాగాల్లో అదరగొట్టి లంకను జయించింది. యువ స్పిన్నర్ మానవ్ సుతార్ (6/55) ఖతర్నాక్ బౌలింగ్‌తో 165 పరుగుల తేడాతో ఆతిథ్య జట్టును చిత్తుగా ఓడించింది. 372 లక్ష్యంతో ఓవర్‌నైట్ స్కోరు 84/4తో ఐదో రోజు, బుధవారం ఛేదన కొనసాగించిన ఆతిథ్య జట్టు 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. సోనల్ దినుషా (84), కెప్టెన్ ధనంజయ డిసిల్వా (59) మాత్రమే పోరాడారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టిన సుతార్ లంక వెన్ను విరిచాడు. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో గిల్‌సేన 1-0 ఆధిక్యంలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ శతకం కొట్టిన దేవదత్ పడిక్కల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు కొలంబోలో ఆదివారం మొదలవుతుంది.

**జడేజా బ్రేక్.. సుతార్ మ్యాజిక్**

తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన మానవ్ సుతార్, రెండో ఇన్నింగ్స్‌లో మరో 6 వికెట్లతో చెలరేగి ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. అఫ్గానిస్థాన్‌పై అరంగేట్ర టెస్టులోనూ ఐదు వికెట్ల హాల్ సాధించిన సుతార్‌కు ఇది వరుసగా రెండో ఐదు వికెట్ల ప్రదర్శన కావడం విశేషం. ఆఖరి రోజు ఉదయం లంక కెప్టెన్ ధనంజయ, తొలి ఇన్నింగ్స్ సెంచరీ వీరుడు దినుషా అద్భుత పోరాట పటిమ చూపెట్టారు. భారత బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొంటూ ఐదో వికెట్‌కు 95 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి గిల్‌సేనకు సవాలు విసిరారు. అయితే డ్రింక్స్ బ్రేక్ తర్వాత జడేజా చురుకైన బౌలింగ్‌తో ధనంజయను ఔట్ చేసి ఈ జోడీని విడదీశాడు. జడేజా ఎక్స్‌ట్రా బౌన్స్‌తో వేసిన బంతికి లంక కెప్టెన్ షార్ట్ ఫైన్ లెగ్‌లో సుతార్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత వచ్చిన నిరోషన్ డిక్‌వెలా (10) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయాడు.





పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లోకీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఈ దశలో నువంతా (20) తోడుగా దినుషా 175/6తో లంకను లంచ్‌కు తీసుకెళ్లాడు. విరామం తర్వాత ఈ ఇద్దరూ రక్షణాత్మకంగా ఆడుతూ వర్షం పడేవరకు వికెట్ కాపాడుకోవాలని చూశారు. ఓ దశలో ఆ జట్టు 199/6తో నిలిచింది. అయితే సుతార్ మళ్లీ బౌలింగ్‌కు దిగడంతో మ్యాచ్ స్వరూపం పూర్తిగా మారిపోయింది. 76వ ఓవర్‌లో సుతార్ దినుషాతో పాటు ప్రభాత్ జయసూర్య (0), లహిరు కుమార (0)ను ఔట్ చేసి భారత్ విజయం ఖాయం చేశాడు. శతకం దిశగా సాగిన దినుషా లెగ్ స్టంప్‌పై పిచ్ అయిన బాల్‌ను వెంటాడి జురెల్‌కు క్యాచ్ ఇవ్వగా.. ప్రభాత్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. లాహిరు.. కీపర్ పంత్‌కు చిక్కాడు. తన తర్వాతి ఓవర్లోనే నువంతాను బౌల్డ్ చేసిన సుతార్ మ్యాచ్ ముగించడంతో భారత ఆటగాళ్ల సంబరాలు మొదలయ్యాయి. ఆట ముగిసిన సాధించిన కొన్ని నిమిషాలకే గాలె మైదానంలో వర్షం మొదలవడంతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఊపిరి పీల్చుకున్నాడు.ఎఅర్‌శతీఎ

188/600 : ఇప్పటిదాకా ఆడిన 600 టెస్టుల్లో భారత్‌కు ఇది 188వ విజయం. అత్యధిక టెస్టు విజయాలు సాధించిన నాలుగో జట్టుగా నిలిచింది. భారత్ తన 300, 400, 500, 600వ టెస్టుల్లో గెలవడం విశేషం.

10/131 : శ్రీలంక గడ్డపై ఒక టెస్టు మ్యాచ్‌లో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేసిన భారత బౌలర్‌గా సుతార్ నిలిచాడు. హర్భజన్, (2008), అశ్విన్ (2015) తర్వాత లంకలో పది వికెట్లు సాధించిన
మూడో బౌలర్‌గా, కెరీర్ రెండో టెస్టులోనే 10 వికెట్ల హాల్ సాధించిన నాలుగో బౌలర్‌గానూ నిలిచాడు.
మహ్మద్ నిస్సార్ తర్వాత తన మొదటి హోమ్, అవే టెస్టుల్లో ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన భారత రెండో బౌలర్ సుతార్.
శ్రీలంక గడ్డపై భారత్‌కు ఇది వరుసగా ఆరో టెస్టు విజయం.

సంక్షిప్త స్కోర్లు
భారత్ తొలి ఇన్నింగ్స్: 462; శ్రీలంక తొలి ఇన్నింగ్స్: 284;
భారత్ రెండో ఇన్నింగ్స్: 193;
శ్రీలంక రెండో ఇన్నింగ్స్ (లక్ష్యం 372): 77.4 ఓవర్లలో 206 ఆలౌట్ (దినుషా 84, ధనంజయ 59, సుతార్ 6/55)

# సింధు ముందుకు.. సేన్ ఇంటికి




న్యూఢిల్లీ: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు, యువ సంచలనం ఆయుష్ శెట్టి ప్రిక్వార్టర్స్ చేరగా.. టైటిల్ ఫేవరెట్ లక్ష్య సేన్ రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో 9వ సీడ్ సింధు 21-16, 21-17తో కెనడాకు చెందిన వెన్ యు జాంగ్‌పై వరుస గేమ్స్‌లో విజయం సాధించింది. ప్రిక్వార్టర్స్‌లో తను చైనా స్టార్, మూడో సీడ్ వాంగ్ జి యితో అమీతుమీ తేల్చుకోనుంది. తొలిసారి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఆడుతున్న యువ షట్లర్ ఉన్నతి హుడా 21-11, 9-21, 21-23తో 12వ సీడ్ మిచెల్ లీ (కెనడా) చేతిలో పోరాడి ఓడిపోయింది. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో లక్ష్యకు అమెరికా షట్లర్ గారెట్ టాన్ షాకిచ్చాడు. 67 నిమిషాల పాటు సాగిన పోరులో లక్ష్య 21-19, 19-21, 17-21తో ఓటమి పాలయ్యాడు. ఇక పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌లో గాయం కారణంగా ప్రత్యర్థులు వాకోవర్ ఇవ్వడంతో భారత స్టార్ జోడీ సాత్విక్- చిరాగ్ శెట్టి నేరుగా ప్రిక్వార్టర్స్‌లోకి అడుగుపెట్టింది. మరోమ్యాచ్‌లో హరిహరన్-ఎంఆర్ అర్జున్ 17-21, 14-21తో కాంగ్ మిన్ హ్యుక్ -- కీ డాంగ్ జూ (కొరియా) చేతిలో ఓడగా.. మిక్స్‌డ్ లో తనీషా క్రాస్టో -- ధ్రువ్ కపిల 21-11, 21-11తో లియాంగ్ చోంగ్-వెంగ్ చీ (మకావు)పై నెగ్గి ప్రిక్వార్టర్స్ చేరింది.



# మహిళలకు స్ఫూర్తినిస్తుంది

'అమీర్‌లోగ్' చిత్రంలో తాను పోషించిన పాత్ర మహిళలకు స్ఫూర్తినిచ్చేలా ఉంటుందని చెప్పింది కథానాయిక వేదా జలంధర్. హైదరాబాద్ బస్తీ నేపథ్య కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి రమణా రెడ్డి సోమ దర్శకత్వం వహించారు. ఈ నెల 21న రానా 'స్పిరిట్' మీడియా ద్వారా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం చిత్ర కథానాయిక వేదా జలంధర్ పాత్రికేయులతో ముచ్చటించింది. ఈ సినిమాలో తాను పక్కింటి అమ్మాయి తరహా పాత్రలో కనిపిస్తానని, ముక్కసూటిగా మాట్లాడటం తన నైజమని చెప్పింది. 'ఈ సినిమా రిలీజైన తర్వాత ప్రతీ ఒక్కరూ నా పాత్ర గురించి మాట్లాడుతారు. హైదరాబాద్ నేటివిటీని ప్రతిబింబించే అద్భుతమైన కథ ఇది. ప్రతీ పాత్రతో ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆరేళ్లయింది. 'అమీర్‌లోగ్' తప్పకుండా నా కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందనే నమ్మకం ఉంది' అని వేదా జలంధర్ తెలిపింది

# మోడ్రన్ మిస్సమ్మ కథ



హర్ష నర్రా, తన్మయి, ఖుషి, సిజు ఏఆర్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మోడ్రన్ మిస్సమ్మ'. సాయిబాబా దర్శకుడు. లాస్య అండ్ మిథున క్రియేషన్స్ తెరకెక్కిస్తున్నాయి. బుధవారం ఈ సినిమాలోని 'బెటర్ బీ ఏ మిస్సమ్మ' అనే తొలిపాటను విడుదల చేశారు. గోపీ సుందర్ స్వరపరచిన ఈ పాటను కిట్టు విస్సాప్రగడ రచించారు. 'కథపై నమ్మకంతో ఈ సినిమాకు 'మోడ్రన్ మిస్సమ్మ' అనే టైటిల్ పెట్టాం. పెళ్లి నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తికరంగా సాగే చిత్రమిది. వినోదానికి పెద్దపీట వేశాం' అని దర్శకుడు తెలిపారు. నేటి ట్రెండ్‌కు తగిన సినిమా ఇదని నిర్మాత చిరంజీవి పమిడి పేర్కొన్నారు.కొ




# అక్కినేని త్రయం అదరగొట్టే లుక్స్..

## 'వెరైటీ ఇండియా' మ్యాగజైన్ కవర్‌పై నాగ్, చైతూ, అఖిల్!

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం (అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్) తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. అతి త్వరలో రాబోయే ఈ ప్రత్యేక సంచిక కోసం అక్కినేని హీరోలు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో వారు సినిమా రంగంలో తమ కుటుంబం సాధించిన అరుదైన విజయాలు, తొమ్మిది దశాబ్దాల సినీ ప్రయాణం, నాటి అనుభవాలు మరియు నేటి తరానికి సంబంధించిన ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. అత్యంత ఆకర్షణీయమైన దుస్తుల్లో, స్టైలిష్ అప్పియరెన్స్‌తో ఉన్న ఈ అక్కినేని హీరోల ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# వెంకటేశ్-కల్యాణ్‌రామ్ మూవీకి క్రేజీ టైటిల్.. 'జనవరి 12 విడుదల'

అనిల్ రావిపూడి ప్రమోషన్స్ అంటే మామూలుగా ఉండవు..తన సినిమాల ప్రచారంలోనూ కొత్తదనం చూపించే ఆయన.. తాజాగా మరోసారి తనదైన స్టైల్‌లో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కీలక పాత్రల్లో తెరకెక్కుతున్న సినిమాకు టైటిల్ ప్రకటించే విషయంలోనూ ఓ ఫన్నీ ఐడియాను తీసుకొచ్చారు. టైటిల్‌తో పాటు సినిమా విడుదల తేదీని కూడా ఒకేసారి రివీల్ చేసి ఆసక్తి పెంచారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్, కల్యాణ్‌రామ్ హీరోలుగా ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాలో వెంకటేశ్, కల్యాణ్‌రామ్ బావా బామ్మర్ది పాత్రల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించింది. 'జనవరి 12 విడుదల' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేసింది. అంతేకాదు.. 'బావ బామ్మర్ది సౌజన్యంతో' అనే క్యాప్షన్‌ను కూడా జత చేసింది. టైటిల్ వినగానే ఇది సినిమా విడుదల తేదీ అనుకుంటే.. అదే సినిమా పేరుగా ఉండటం విశేషం. టైటిల్ ప్రకటన కోసం రూపొందించిన వీడియోలో వెంకటేశ్, కల్యాణ్‌రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి.. అనిల్ రావిపూడిని సినిమా పేరేంటని అడుగుతారు. అందుకు ఆయన పదే పదే 'జనవరి 12 విడుదల' అని చెబుతుంటారు. తొలుత అది రిలీజ్ డేట్ అని భావించిన హీరోలు.. చివర్లో అదే సినిమా టైటిల్ అని తెలుసుకుని సరదాగా స్పందిస్తారు. టైటిల్ రివీల్ వీడియోలో దర్శకుడు అనిల్ రావిపూడి ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు ప్రత్యేకంగా నివాళి అర్పించారు. ఈవీవీ తెరకెక్కించిన 'అప్పుల అప్పారావు'లోని కామెడీ సీక్వెన్స్‌ను గుర్తు చేసేలా వీడియోను రూపొందించారు. ఇలా తన కామెడీ మార్క్‌తో పాటు పాత తరం హాస్యాన్ని కలిపి టైటిల్ అనౌన్స్‌మెంట్‌ను కూడా ఓ ఎంటర్‌టైనింగ్ వీడియోగా మార్చారు.




printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512